THE ANDHRA PATRIKA MADRAS

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0 లు, ప్యాకింగ్ పోస్టేజి రూ 1-5-0
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మద్రాసు 1

ఆంధ్రపత్రిక

శ్రీమద్భగవద్గీత
గ్రంథకర్త శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
అరవముద్రణము
వెల రు 4-0-0 పోస్టేజి రు 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No M, 1118 సంపుటం 38 సంచిక 77 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO సోమవారం 18-6-1951 వెల 1 అణా

తూర్పు పంజాబ్‌లో గవర్నరు పరిపాలన: త్వరలో అధ్యక్షుని ప్రకటన

ముఖ్యమంత్రిభార్గవారాజీనామాఫలితం

మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడానికి సాచార్, కైరిన సింగ్ నిరాకరణ

సిమ్లా, జూన్ 17 పంజాబు ముఖ్యమంత్రి డా॥ గోపీచందు భార్గవా కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీబోర్డువారి ఆదేశానుసారము తమ ముఖ్యమంత్రి పదవికి నిన్నసాయంకాలం 6-30 గం॥లకు రాజీనామాను పంజాబు గవర్నర్ చందులాలు త్రివేదిగారికి అందజేసిరి

నేడుదయం పంజాబు గవర్నరు భీమసేనసాచారు సర్దారు ప్రతాప సింగుకైరానుగార్లను పిలిపించి ఒక గంటసేపు మాట్లాడిరి మంత్రివర్గ స్థాపనాబాధ్యతను స్వీకరింపజాలమని వీరు గవర్నరుగారికి స్పష్టంచేసినట్లు తెలుస్తున్నది

గవర్నరు భవనమునుండి నేడు యీ క్రింది ప్రకటన చేయబడెను

భార్గవాగారు తమ ముఖ్యమంత్రి పదవికి నేటి సాయంకాలము రాజీనామానిచ్చిరి కాని పందర్భపరిస్థితులను పర్యాలోచన చేసికొనునిమిత్తమై కొంతవ్యవధి కావలసియుండుటవల్ల, భార్గవాగారిని వారి సహచర మంత్రులను అధికారపదవిలోనే ఉంటూ ఉండవలసినదని గవర్నరుగారు కోరిరి భార్గవా గారు అందుకు అనుమతించిరి

కేంద్ర పార్లమెంటరీ బోర్డువారు తమ నిర్ణయమును కూర్చుకొను విషయమై పునః పరిశీలన చేయవలసినదిగా కోరుచు ఒక విజ్ఞాపనను భార్గవాగారును, పంజాబు అసెంబ్లీలో ఆయనపక్షమున వున్న అధికసంఖ్యాక సభ్యులును కలిసి తయారుచేయుచున్నారని భార్గవా గారు నేడు వెల్లడించిరి రాష్ట్రపరిపాలనము గవర్నరుహస్తగతము చేయవద్దని ఆ విజ్ఞాపనలో విన్నవింప బడుచున్నది కేంద్ర పార్లమెంటరీ బోర్డువారే తమకోరిన్నట్లైన వారిని మంత్రులుగా నియమించి కొత్తమంత్రి వర్గమును ఏర్పాటు చేయవలెనని యీ విజ్ఞాపనలో కోరబడుచున్నది ఈ విజ్ఞాపన ఒకటి రెండు దినములలో పంపబడును

భార్గవాగారికి ప్రతికూల వర్గమైన భీమసేన సాచారు వర్గమువారు కూడా అటువంటి విజ్ఞాపనను తయారు చేయుచున్నారని రాజకీయ వర్గములద్వారా తెలుస్తోంది

భార్గవాగారు ఏ సందర్భ కారణములవల్ల రాజీనామా యిచ్చారో వివరిస్తూ యీ క్రింది రీతిగా ఒక ప్రకటన నేడు చేశారు —

కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డువారు నా ముఖ్యమంత్రి పదవికి రాజీనామా యివ్వవలసినదని ఉత్తరువు చేశారు అందుమీదట పంజాబు అసెంబ్లీలోని కాంగ్రెసు పార్టీలోని నా పక్షమువారితో నేను సంప్రతించాను పంజాబు అసెంబ్లీలో 77 మంది సభ్యులు కలరు వారిలో 70 మంది కాంగ్రెసు పార్టీవారు వారిలో ముగ్గురు మెంబర్లు నా వర్గములోగాని, ఎదిరి వర్గములోగాని చేరకుండా తటస్థంగా ఉన్నారు నా పక్షమువారు 40 మంది ఉన్నారు నా వర్గమువారితో నేను సంప్రతించినప్పుడు వారితో నేను రాజీనామా నీయవలసియున్నది అందువల్ల పార్లమెంటరీ బోర్డువారి ఆజ్ఞానుసారము వెంటనే రాజీనామా నీయజాలకున్నాను రాష్ట్రపరిపాలనము గవర్నరుకు ఒప్పగించుట కాంగ్రెసుకు అప్రతిష్ఠగా ఉంటుంది 77 మంది అసెంబ్లీ సభ్యులలో 70 మంది కాంగ్రెసుపార్టీ సభ్యులుగా ఉన్నటువంటి సందర్భములో కాంగ్రెసు పార్టీవారు ప్రభుత్వాధికారమును నిర్వహింపలేకపోయినారంటే అది కాంగ్రెసుకే అగౌరవంగా యుండుటయేకాక, కాంగ్రెసు అసెంబ్లీ పార్టీలోని మరెవ్వరి సైతము మంత్రివర్గము నేర్పాటు చేయవలసినదిగా కేంద్ర పార్లమెంటరీబోర్డువారు కోరినప్పటికీ నాకు నమ్మకమే కేంద్ర పార్లమెంటరీబోర్డువారే మంత్రివర్గమును నామినేటు చేసినప్పటికీ చేయవచ్చు భారతదేశ విధిజనములంగా ఎక్కువగా నష్టపడి, దెబ్బతిన్నటువంటి రాష్ట్రము పంజాబురాష్ట్రము కష్టసష్టలపాలైన ప్రజల పునరావాస సౌకర్యములకై అనేక పథకములను నేను తయారుచేసి యున్నాను పంజాబురాష్ట్ర భవిష్యదభివృద్ధికి ఆగ్నేయప్లానులు తయారుచేసినాము గవర్నరు పరిపాలన అమలులోనికివస్తే యీ ప్లానులన్నీ తిలక్రిందులు అవుతాయి ఇతర రాష్ట్రాలతో పోలిస్తే పంజాబులోని కాంగ్రెసు మంత్రివర్గము సమర్థంగానే వ్యవహరించింది ప్రజాప్రతినిధులమైన మేము గవర్నరు పరిపాలనను సెలకొల్పుటకు అంగీకరింపము పార్లమెంటరీ బోర్డువారు తమ నిర్ణయమును పరిశీలింపవలెనని కోరుటకు నేను యిప్పుడు స్వతంత్రుడను వారి ఆజ్ఞకు బద్ధుడై రాజీనామా యిచ్చాను గనుక, వారి అభిప్రాయ నిర్ణయమును పునఃపరిశీలించవలసినదిగా కోరుచున్నాను 70 మంది కాంగ్రెసు

(2-వ పేజీ చూడుడు)

కమ్యూనిస్టురాజ్యాలతో వాణిజ్యం

ఆంక్షలు అమలుపరచే తేదికి వాయిదా

వాషింగ్టన్, జూన్ 16 : సోవియెట్ యూనియన్‌కు, తదితర కమ్యూనిస్టు రాజ్యాలకు యుద్ధానికి పనికివచ్చే సరకులు ఎగుమతి చేసే దేశాలకు ఆర్థిక సహాయం నిలుపుచేయాలని విధిస్తూ అమెరికా కాంగ్రెసు ఇటీవల ఒక శాసనం చేసినది ఆ చట్టాన్ని అమలు పరచే తేదీని కొలది కాలంవరకు వాయిదా వేసినట్లు అధ్యక్షుడు ట్రూమన్ నిన్న ప్రకటించారు

అమెరికా జాతీయ భద్రతామండలి ఈ చర్య సిఫారసు చేసినదని ఆయన సూచించారు కాంగ్రెసు చేసినచట్టం యుద్ధానికి పనికివచ్చే కొలది సరకులపై వర్తిస్తుంది

అదేసమయంలో, అమెరికానుండి సహాయం పొందుతున్న దేశాలు అట్టి సరకులు కమ్యూనిస్టు రాజ్యాలకు సరఫరా కాకుండా నిరోధించడానికి తగిన కట్టు దిట్టం చేయాలని కూడా జాతీయ భద్రతామండలి ఉద్బోధించినది

కమ్యూనిస్టు చైనాపై సమితి ఆర్థిక ఆంక్షలు

సమితి సంఘానికి అమెరికా నివేదిక

సమితి కేంద్ర కార్యాలయం, జూన్ 16 యుద్ధవిరమణాలు, జాతి నిర్మాణానికి పనికివచ్చే సరకులు చైనాకు ఎగుమతి చేయకూడదంటూ సమితి విధించిన ఆంక్షను అతి కఠినంగా అమలుపరుస్తున్నట్లు అమెరికా ఈ రోజున సమితికి తెలియపరిచినది

చైనాపై ఆర్థిక ఆంక్షలు విధిస్తూ జనరల్ అసెంబ్లీ మే 18 వ తేదీని ఒక తీర్మానం చేసినది ఆర్థికాంతరాయ్యా సమితి అదనపు సరకుల సంఘానికి సమర్పించిన మొదటి నివేదికలో అమెరికా ఇంకా అలా తెలియపరిచినది ప్రజాస్వామ్య దేశాలకు సంబంధించినంత వరకు సమితి ఆంక్షలను తుచదప్పకుండా అమలుపరచడమైనది

బ్రిటిష్ రవాణా నౌకలకు నూనె సరఫరా నిలుపుదలగూర్చి పర్షియాపరిశీలన

అవాంతర పరిస్థితులలో తీసుకొన తగు చర్యలపై బ్రిటిష్ మధ్యప్రాచ్య సేనానుల చర్చలు

టెహరాన్, జూన్ 16 పర్షియాలోని నూనె పరిశ్రమ జాతిపరం చేస్తూ శాసనం చేసిన తేదినుండి, నూనె విక్రయంవల్ల భిన్నించిన ఆదాయంలో సూటికి 75 వంతులు పెంటనే తనకు చెల్లించవలసిన దని ప్రభుత్వం ఆంగ్లో ఇరానియన్ నూనె సంస్థకు సూచించినది ఆ సూచనలకు నూనె సంస్థనుండి సంతృప్తికర మైన సమాధానం రాకపోతే బ్రిటిష్ నూనె కంపెనీవారు కాకపోతే పర్షియా ప్రభుత్వం నూనె సరఫరా పూర్తిగా నిలుపుచేయడం జరుగవచ్చు

సమాధానం ఇవ్వడానికిగాను మొదట అదివారంవరకు మాత్రమే వ్యవధి ఇవ్వబడినదని కాని, అమెరికా రాయబారి డాక్టర్ హెన్రీ గ్రీడీ అధ్యర్థనపై మంగళవారం వరకు వ్యవధి ఇవ్వడానికి ప్రధానమంత్రి డాక్టర్ మహమ్మద్ ముసాదిక్ అంగీకరించారు

మధ్యప్రాచ్యంలోని బ్రిటిష్ సైన్యాధిపతుల సంప్రతింపులు

లండన్, జూన్ 16 : అవసరమైతే పర్షియాలోని బ్రిటిష్‌వారి ఆస్తులు ప్రాణాలు రక్షించడానికి జరుపవలసిన చర్యలపై మధ్యప్రాచ్యంలోని బ్రిటిష్ సైన్యాధిపతుల సంప్రతింపులు జరగుతున్నారని ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు చెబుతున్నారు

బ్రిటిష్ సైన్యాధిపతుల కయిరో సమావేశానికి పర్షియాలోని తీవ్రతకారణమని కమనీయ శాఖ ప్రతినిధి ఒకరు ప్రకటించారు

బ్రిటిష్‌వారిని పర్షియానుండి పంపివేయడానికి కాక, అవసరమైతే అక్కడికి బ్రిటిష్ సైన్యాలు పంపడానికి కూడా పథకాలు తీయగలరట

ఇరాక్‌లో హబ్బానియా, మెఖుశాలవద్ద నున్న విమానాశ్రయాలు ఉపయోగించడానికి బ్రిటనుకు అధికారం ఉన్నది ఈకారణంచేతనే సూయజ్ కాలువ ప్రాంతంలో ఏర్పాటు అయిన బ్రిటిషు విమానసైన్యవిన్యాసాలు కూడా రద్దు అయినట్లు ఇక్కడివారు తెలుస్తున్నారు

ప్రతినిధివర్గం వారి సంభాషణలు

టెహరాన్, జూన్ 17 ప్రస్తుతం టెహరాన్‌లో ఉన్న ఆంగ్లో ఇరానియన్ నూనె సంస్థప్రతినిధివర్గం ఈరోజున రెండవ పర్యాయం పర్షియా ప్రభుత్వం ప్రతినిధివర్గం వారితో సంభాషణలు జరిపారు లండన్ నుండి సమాధానం వచ్చేలోగా తత్సంబంధమైన ఇతర విషయాలపై చర్చించే నిమిత్తం నేటి సమావేశం ఏర్పాటు జరిగినది నేటి సంభాషణలు ఒక గంటసేపు జరిగినవి

'త్వరలోనే కమ్యూనిస్టులు భారీఎత్తున మరొకదండయాత్రప్రారంభింపవచ్చు'

వాన్‌ఫ్లీట్ హెచ్చరిక: యుద్ధగతిలో మాంద్యం

కొరియా, జూన్ 16 కమ్యూనిస్టులు మళ్లీ త్వరలోనే తృతీయ పర్యాయం దండయాత్ర ప్రారంభించవచ్చునని కొరియాలోని ఐక్యరాజ్య భూసైన్యాల అధిపతి జనరల్ జేమ్సు వాన్‌ఫ్లీట్ నిన్న ఇక్కడి పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రకటించాడు

శీర్షాన్ — హ్యాంగ్యాంగ్ — సంధ్యా ప్రాంతం పరస్పరమైపోవటం కమ్యూనిస్టులకు నిజంగా చాలా పెద్ద దెబ్బే; కాని వారివద్ద యింకా కావలసినంత అంగబలం రిజర్వులో వుంది మనని సముద్రంలోకి నెట్టి పారెయ్యడానికి కమ్యూనిస్టులు ఈ రిజర్వుబలంతో మళ్లీ యింకోసారి ప్రయత్నం చెయ్యవచ్చునని, కొన్ని విదర్శనలబల్ల గట్టిగా అనిపిస్తోంది ఈ దండయాత్ర సరిగ్గా ఎప్పుడు ప్రారంభిస్తారో చెప్పలేనుగాని అతి త్వరలోనే ప్రారంభం అవుతుందనడానికి మాత్రం సందేహంలేదు

యుద్ధగమనం

టోకియో, జూన్ 17: కొరియా మధ్య రంగంలో ఈ వేళ సంఘర్షణలు పూర్తిగా సమసి పోయాయి, కమ్యూనిస్టు సైన్యాలు తిరోగమిస్తున్నకొద్దీ ఐక్యరాజ్య సైన్యాలు మెల్లిమెల్లిగా ముందుకు సాగిపోతున్నాయి, మధ్యరంగంలో ఐక్యరాజ్య సైన్యాలు నిన్నటి రోజున 2 మైళ్లు పురోగమించినట్లు ప్రకటింప బడింది అయితే, యాంగూ ఇంజేలకు ఉత్తరంగా మాత్రం కమ్యూనిస్టులు యింకా తీవ్రంగానే ప్రతిఘటన సాగిస్తున్నారు మళ్లీను పారాన్నవ తూర్పు పారాన్నవ కమ్యూనిస్టుల ప్రతిఘటన అల్పంగావుంది ఈ వారం రోజుల్లో గాయపడినటువంటివారు, విహరులైనటువంటివారు కమ్యూనిస్టు సైనికుల సంఖ్య 12,800 వారా తెలుస్తున్నది అంతకన్న తేలియజేయబడింది

కాంగ్రెస్‌నుండి వైదొలగినవారి బాధ్యతారహిత విమర్శలఖండన

సహేతుకమైన ఆరోపణలవిచారణకు సర్వదా సంసిద్ధులమేనని టాండన్ ఉద్ఘాటన

అలహాబాదు, జూన్ 16 ఇటీవల కాంగ్రెసునుండి వైదొలగిన మిత్రులు కొందరు కాంగ్రెస్‌పై గావించిన ఆరోపణలను కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడు శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ నేడిచ్చిన ప్రకటనలో ఖండించారు ఈ ఆరోపణలు బాధ్యతారహితమైనవనీ, కేవలం నిరాధారమైనవని, రాబోవున్నికలలో అధికారాన్ని హస్తగతం చేసికొన కాంక్షించువారు చేసినవని శ్రీ టాండన్ గారన్నారు

అలహాబాదు జిల్లా కాంగ్రెస్ సంఘము వారు సమావేశ పరిచిన డివిజనల్ కాన్ఫరెన్సు బహిరంగ సమావేశంలో శ్రీ టాండన్ గారు ఉపన్యసిస్తూ ఇటవల కాంగ్రెస్ నుండి వైదొలగినవారు ఆశయ భేదములవల్ల వైదొలగ లేదనీ, వ్యక్తిగతములగు స్పర్థలవల్ల వైదొలగారని అన్నారు "త్రిపాక్షిక ఆశయము కాంగ్రెస్ ఆశయమేనని ఆచార్య కృపలానీ గారు బహిరంగంగా ప్రకటించారు ఈ ఆశయాన్ని అమలుచేసే విషయంలో మాత్రము వారు భేదించుకున్నారు వారి ఉద్దేశ్యములు నిష్కల్మషములే అయినయెడల తల్లి సంస్థను విడనాడకుండా పద్ధతి విషయమై రాజీ జరుగలియ్యెడిది" అని శ్రీ టాండన్ గారన్నారు తనకును ఆచార్య కృపలానికిని యేర్పడిన విభేదముల విషయమై టాండన్ గారు ప్రస్తావిస్తూ అవమ్మబాబాదు ఏ ఐ సీ సీ సభలో ఒక ఉపసంఘంలో ప్రతినిధులుకాని వారిని, సభకు రాని వారిని కొందరిని చేర్చి నందుకు ఆచార్య కృపలానీగారు ఆక్షేపించారనీ, ఈ ఆచారమును అనుమతించే నిబంధనలను తాను చూపినప్పటికీ ఆచార్యునికి సంతృప్తి కలుగలేదని అన్నారు

ప్రభుత్వంవారు సహకరించక పోవుటవల్ల తాను కాంగ్రెస్ అధ్యక్షుడవదికి రాజీనామా యివ్వవలసి వచ్చెనని యిటవల ఆచార్య కృపలానీగారు చేసిన ప్రకటన విషయమై టాండన్ గారు ప్రస్తావిస్తూ ఈ విషయంలో ఆచార్య కృపలానీయెడల తనకు సంపూర్ణమైన సానుభూతి కలదన్నారు జనసామాన్యము పక్షమున సంబంధించిన అన్ని విషయాల్లోను ప్రభుత్వం వారికి సలహాయిచ్చే కూటమి, మార్గంచూపే కూటమి ప్రభుత్వమువారి చర్యలను ధృవపరిచేకూటమి కాంగ్రెసుకు కలదని శ్రీ టాండన్ గారు అన్నారు వివప్పటికీ కాంగ్రెస్ అధ్యక్షుడవదికి రాజీనామాయిచ్చి తిరువాంకూర్ ప్రభుత్వంవారు ఆక్రమాలు చేశారని ఆరోపించడం తనకు సమ్మతం కాదన్నారు రాజీనామా యివ్వకపోవడానే ఆచార్య కృపలానీ పరిస్థితులను సమర్థించకపోవలియ్యెడిదన్నారు

కాంగ్రెసు ప్రజాస్వామ్య పద్ధతులలో వ్యవహరించడం లేదనే ఆరోపణల విషయమై శ్రీ టాండన్ ప్రస్తావిస్తూ బాధ్యతలేనివారు విమర్శించడం సులభమన్నారు ఆరోపణలు చేసినవారు వాటిని ఋజువు చేయడానికి నిదర్శనాలు చూపినట్లయితే తాను విచారణ జరపడం సులభమయ్యేదనని ఆయన చెప్పుతూ ఆరోపణలు చేసినవారు అట్టిదేమీ చేయలేదన్నారు కాంగ్రెస్ వర్కర్లు, అధికారులు, పరస్పరము సహకరించాలని శ్రీ టాండన్ గారు చెప్పుతూ కాంగ్రెస్ వర్కర్లు పరిపాలనకు సంబంధించిన విద్యావ్యవహారాలలో వేలు పెట్టకూడదన్నారు ప్రతి కాంగ్రెస్ సభ్యుడూ కాంగ్రెస్ నియమ నిబంధనావళిని గౌరవించాలని వానిలో నిర్దేశించబడిన పద్ధతిని అనుసరించాలనీ ఆయన చెప్పుతూ ఈ పద్ధతులకు ఆటంకము లున్నవారు నిబంధనలను తయారుచేసిన సమయమునే తమ ఆక్షేపణలను తెలుపవలసి యుండెనన్నారు

ఏపార్టీ యోగ్యతనైనా ఆపార్టీ విధానమును బట్టి కార్య క్రమమునుబట్టి నిర్ణయించాలని శ్రీ టాండన్ చెప్పుతూ కాంగ్రెసువారి సర్వోదయాశయము అత్యధిక సంఖ్యాకులకు అత్యధిక శ్రేయము చేకూర్చునట్టి దన్నారు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ కాలగండ్లలో సాధించవలసిన దానినంతటిని సాధించజాలక పోయినప్పటికీ కాంగ్రెస్ అధికారమును స్వీకరించుటకు పూర్వముండిన పరిస్థితుల కంటె యిప్పటి పరిస్థితులు చాలా మెలుగుగా వున్నవన్నారు కంట్రోళ్లు అనివీలికి, లంచగొండితనానికి కారణభూత మైనప్పటికీ, చదువుద్దేశ్యంతోనే, పరిమితంగానున్న ధాన్యాన్ని అందరికీ న్యాయంగా పంచే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వంవారు వాటిని అమలు చేశారన్నారు

ఆచార్య కృపలానీగారి రాజీనామాను అంగీకరిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు వారికి మెన్న జాబు వ్రాశారు

పత్రికపై నిషేధం

టెహరాన్, జూన్, 17 : అబదాన్ మిలిటరీ గవర్నరు జనరల్ అజీజుల్లా కలామ్ ఈరోజున ఆంగ్లో-ఇరానియన్ నూనె సంస్థ పర్షియన్ భాషలో ప్రచురించే వార్తాపత్రిక "ఖుబర్ హైయేర్నోక్" ప్రచురణ నిషేధించాడు

పశ్చిమ బెర్లిన్‌పై సోవియెట్ నిర్బంధాలు

పశ్చిమ మిత్రదేశాల సైన్యాధిపతుల హెచ్చరిక

బెర్లిన్, జూన్ 16 పశ్చిమ బెర్లిన్‌లో వాణిజ్యంపై తూర్పు జర్మనీవిధించిన నిర్బంధాలకు సమాధానంగా పశ్చిమ బెర్లిన్‌నుండి తూర్పుజర్మనీకి సరుకులు సరఫరాకాకుండా నిరోధించడం జరుగుతుందని మూడు పశ్చిమ రాజ్యాల సైన్యాధిపతులు యీ రోజున హెచ్చరించారు

పశ్చిమరాజ్యాల సైన్యాధిపతులు యీ రోజున పశ్చిమబెర్లిన్ మేయర్ ఎర్నెస్టు రాయిటర్‌కు ఒకలేఖ పంపారు తూర్పు జర్మనీకి కొన్ని సరుకులు ఎగుమతిచేయడానికి వ్యాపారస్థులు పెట్టుకొనే దరఖాస్తులను తమఆంతిమ ఆమోదంనిమిత్తం పంపమని దానిలోవారు సూచించారు

పోలీసులు ఆధికారులను బెదరించడానికే యీ చర్యజరపడమైనదని పశ్చిమ మిత్రదేశాల వర్గాలవారు తెలుస్తున్నారు

పరస్పర వాణిజ్య ఒడంబడికలు

వాషింగ్టన్, జూన్ 16 పరస్పరవాణిజ్య ఒడంబడికల చట్టాన్ని మరి రెండేళ్లపాటు అనగా 1953 జూన్ 16 వ తేదీ వరకు పొడిగిస్తూ అమెరికా కాంగ్రెసు తయారుచేసిన ఒకబిల్లుమీద అధ్యక్షుడు ట్రూమన్ ఈవేళ సంతకం చేశాడు రష్యాకు రష్యా అనుచర రాజ్యాలకు వాణిజ్యరీత్యా ఏ విధమైనకాయితీలు యివ్వకూడదని, ఈ బిల్లులో నిబంధించబడింది స్వతంత్రదేశాలమధ్య వ్యాపారం పెంపొందించడానికే అమెరికా సర్వకక్షులు కృషి చేయగలదని ట్రూమన్ ఈ సందర్భములో ప్రకటించాడు

ఇండియాకు అమెరికా ఆర్థిక సహాయం

ఏదో రూపంగా లభించే అవకాశాలున్నట్లు శ్రీ దేశ్‌ముఖ్ ప్రకటన

పూనా, జూన్ 16 ఏదోరకమైన ఆర్థిక సహకార ఒడంబడిక రీత్యా అమెరికానుండి ఇండియాకు ఆర్థికసహాయంలభించే అవకాశాలు ఉన్నట్లు కేంద్ర ఆర్థికశాఖామంత్రి శ్రీ సి డి దేశ్‌ముఖ్ నేడు ఇక్కడ సూచించారు

"అమెరికా నుండి ఆర్థిక సహాయం లభించినట్లయితే, కొన్ని అత్యంత ప్రధానమైన అభివృద్ధి ప్రణాళికలకు ప్రతిబంధకంగా ఉన్న సమస్యలను ఇండియా పరిష్కరించుకొనగలదు అంతేకాక, సైకాళ్యంలో మునిగిన కొందరు భారతీయుల బైఖరి భవితంగా దేశంలోని ప్రస్తుత సామాజిక వ్యవస్థలో ఎట్టి విపరీత పరిణామాలు సంభవించకుండా చేయడం కూడా సాధ్యమౌతుంది అందువల్ల ఇండియాకు ఆర్థికంగా తోడ్పడడం ఈ ఉభయ దేశాలకు ప్రయోజన కరమని అమెరికా తలచవచ్చు" అని కూడా శ్రీ దేశముఖ్ చెప్పారు

మహారాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ బి ఎస్ హిరే తన గౌరవార్థం చేసిన తేనీటివిందులో ప్రసంగిస్తూ ఆర్థిక శాఖా మంత్రి ఇంకా ఇలా చెప్పారు :— "ఆహారధాన్యాల కొనుబడికొరకు అమెరికా ఒక ఋణం ఇచ్చినది కొలంబో ప్రణాళిక రీత్యా కొంత సహాయం చేయడానికి కెనడా, ఆస్ట్రేలియాలు నిశ్చయించినవి ఈ దేశాల సహాయంతో భారత దేశంలో ద్రవ్యోల్బణం అరికట్టడమేకాక, ఆహారధాన్యాల ధరలు పెరుగకుండా నిరోధించడంకూడా సాధ్యం

"ప్రస్తుతం భారతదేశం ఎదుర్కొంటున్న చిక్కులను ప్రభుత్వం తొలగించలేక పోయినదని విమర్శించేవారు కొందరపడుతున్నారని చెప్పకతప్పదు ఈ సమస్యల పరిష్కారానికి అన్ని వర్గాలవారు ప్రభుత్వంతో సహకరించి కృషి చేయవలసి ఉన్నది"

ఈ విందుకు కేంద్ర పర్యాటకశాఖామంత్రి శ్రీ ఎన్ వి గాడ్గిల్ కూడా హాజరైనారు

నేపాల్ అభివృద్ధికి భారతదేశం అన్నివిధాలా సహాయపడగలదు

పండిట్ నెహ్రూ హిమాలయ మధ్యే మార్గాన్ని అనుసరించి సంస్కరణలు సాధించమని ఉద్బోధ

ఖాట్మాండు, జూన్ 16 నేపాలు స్వాతంత్ర్యాన్ని భారతదేశం సంపూర్ణంగా గౌరవిస్తుందనీ, నేపాలు స్వతంత్రంగా వుండడం ఒక్క నేపాలుకు మాత్రమేగాక భారతదేశానికీ, యావత్ ప్రపంచ శ్రేయానికి ముఖ్యమనీ భారత ప్రధాని పండిత నెహ్రూగారు నేడు యిచ్చట బ్రహ్మాండమైన సభలో ఉపన్యసిస్తూ అన్నారు ఒకలక్ష 50 వేలమంది సమావేశమై యున్న యీ సభకు నేపాలు రాజు త్రిభువన వీరవిక్రమషాదేవ్ అధ్యక్షత వహించారు

ప్రాచీన కాలంలో నేపాలు స్వతంత్రంగా వుండెననే విషయం నిర్వివాదమనీ, అనాదినుండి నేపాలు భారత దేశాలు మిత్ర భావమున మెలగుచుండినవనీ, ఉభయదేశముల మధ్య వైజ్ఞానిక సంబంధా లుండెనని పండిత నెహ్రూగారు ఉపన్యాసంలో చెప్పారు

కాలం మారుతున్నదనే విషయం గ్రహించకుండా, పూర్వవ్యవస్థను పట్టుకొని ప్రాకులాడటం మంచిది కాదని తీవ్రమైన మార్పులు చేయడంకూడ మంచిది కాదని, తీవ్రమార్పులు చేసేయెడల అంతరంగిక కలహాలు, వినాశము తప్పదని పండిత నెహ్రూగారు చెప్పుతూ, మధ్యమార్గం అవలంబించడం ఉత్తమమని తన అనుభవంవల్ల తేటపడిందన్నారు శాంతి భద్రతలు లేనిది ఏదేశమూ అభివృద్ధి కావలదన్నారు నేపాలు ప్రజలలో వివిధ వర్గముల వారు రాజీమార్గం ద్వారాను, సమాధాన మార్గం ద్వారాను సంపూర్ణ ప్రజాస్వామ్య స్థాపనకు పడుముకట్టడం గర్వకారణమవుతున్నదన్నారు నేపాలు వ్యవహారాలలో భారత దేశం జోక్యం కలిగించుకొనగోరుతున్నదనే భావం తప్పని పండిత నెహ్రూగారు ఉద్ఘాటించారు సాంకేతిక సహాయం కావాలని నేపాలు అర్థించే యెడల భారతదేశం అట్టిసహాయం చేస్తుందని, పండితుడు చెప్పుతూ నేపాలు పరిపాలనా బాధ్యత మాత్రము నేపాలు వారుకనలది, నేపాలు ప్రజలదీ అని అన్నారు

రాజా త్రిభువన వీరవిక్రముడు పండిత నెహ్రూను ఆహ్వానిస్తూ నెహ్రూగారు ప్రపంచమహాపురుషులలోను, ఆసియ మహా పురుషులలోను ఒకరని అన్నారు నేపాలు ప్రభుత్వ ఆహ్వానంపై పండితుడు విచ్చేశారన్నారు

నేపాలు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎమ్ పి కొయిరాలాగారు ఉపన్యసిస్తూ నేపాలు భారతదేశ సంబంధాలు బహు ప్రాచీనమైనవని అన్నారు సంతుభితమైయున్న ప్రస్తుత ప్రపంచంలో శాంతి స్థాపనకు నెహ్రూ చేస్తున్నకృషి ప్రసిద్ధమన్నారు

నెహ్రూకు ఘనమగు స్వాగతము

ఖాట్మాండు, జూన్ 16 భారత ప్రధాని పండిత నెహ్రూగారికి సుస్వాగత మొసంగడానికిగాను ఖాట్మాండూకు 5 మైళ్ళ దూరంలోవున్న గాచేర్ విమానాశ్రయానికి 50 వేలకుపైగా ప్రజలు వచ్చారు నెహ్రూగారి విమానము మేఘములను భేదించుకొని వచ్చుచుండగా ఈ బ్రహ్మాండమైన జనసమూహము జయ జయ ధ్వనములు చేశారు చిరునవ్వుతో నెహ్రూగారు విమానం నుండి దిగగానే ఆయన గౌరవార్థం 21 ఫిరంగులు పేల్చారు రాజా త్రిభువన వీరవిక్రముడు యువరాజు మున్నగు అనేకులు పండిత నెహ్రూను ఆహ్వానించారు శ్రీమతి ఇందిరా గాంధీని నేపాలు మంత్రి సువర్ణ షంషేర్ భార్య మున్నగువారు ఆహ్వానించగా నేపాలు రాజు కమ్మెరాతో పొమ్మలుతీశారు విమానాశ్రయంలో 27 రాజకీయ, సాంఘికసంస్థలు నెహ్రూకు స్వాగతంచెప్పి పుష్పమాలలు వేశారు తరువాత పండిత నెహ్రూగారిని బ్రహ్మాండమైన ఊరేగింపులో విమానాశ్రయం నుండి నగరానికి తీసుకొని వెళ్ళారు ఈ ఊరేగింపు 5 మైళ్ళ నిడివికలదై యుండెను

నెహ్రూ వచ్చినప్పుడు విమానాశ్రయము వద్ద నల్లజండాలు విసిరిన 10 మందిని పోలీసులు అరెస్టుచేశారు వీరిలో 7 గురు బాలికలు కలరు

సూయజ్ కాలువలో ప్రయాణంచేసే నౌకలు

ఈజిప్టు నిర్బంధాలపై అమెరికా ఆక్షేపణ

కైరో, జూన్ 16 సూయజ్ కాలువ గుండా ప్రయాణంచేసే వాణిజ్య నౌకలపైనా, ముఖ్యంగా సూయజ్ రవాణానౌకలపైనా ఈజిప్టు ప్రభుత్వం విధించిన నిర్బంధాలపట్ల అమెరికా ఈ రోజున తన ఆక్షేపణ తెలియపరిచినది

అమెరికా రాయబారి కిఫర్‌సన్ కాఫరీ ఈ రోజున అలెగ్జాండ్రియాలో ఈజిప్టు విదేశాంగమంత్రి పాలా ఎల్‌దీన్‌పాషాను కలుసుకుని ఈ సందర్భంలో అమెరికా ప్రభుత్వం పంపినలేఖను అయనకు అందచేశారు

ఈజిప్టు విధించిన నిర్బంధాలను ఇంతవరకు బ్రిటన్, ఫ్రాన్సు, స్వీడన్, నార్వే, దక్షిణాఫ్రికా, హాలండుదేశాల ప్రభుత్వాలు అభిక్షేపించినవి

అయా దేశాలకు తంపే సమాధానాన్ని ఈజిప్టు విదేశాంగశాఖ తయారు చేస్తున్నట్లు తెలుస్తున్నది

జపాన్ శాంతిసంధి

తన సంప్రతింపుల ఫలితంపై ట్రూమన్‌కు దల్స్ నివేదిక

వాషింగ్టన్, జూన్ 16 జపాను సంధి ఒడంబడిక విషయమై బ్రిటన్ ఫ్రాంచి ప్రభుత్వాలతో తానుజరిపిన రాయబారాల ఫలితాలను జాన్ ఫాస్టర్ డల్సు నిన్న లండన్‌నుంచి వాషింగ్టన్‌కు తిరిగి రాగానే అధ్యక్షుడు ట్రూమన్‌కు నివేదించాడు డల్సుకూ, ట్రూమన్‌కూ జరిగిన ఈ సమావేశంలో అమెరికా విదేశాంగమంత్రి డీన్ అచిసన్‌కూడ పాల్గొన్నాడు

రాయబారాల ప్రారంభదశలో బ్రిటిష్ ప్రభుత్వానికీ, తనకూ చాలా విషయాలమీద అభిప్రాయాలు భేదించాయి కాని, ఈ అభిప్రాయ భేదాలన్నీ చివరికి సామరస్యంగా పరిష్కారం చేసుకోగల్గామని, డల్సు ట్రూమన్‌కు తెలియజేశాడు అయితే ప్రధాన సూత్రాలమీద మాత్రం ఉభయపక్షాలు మొదట్నుంచీ ఏకాభిప్రాయంతోనే వున్నాయనీ, ఇది ఉభయపక్షాలూ స్వచ్ఛందంగా కుదుర్చుకున్న ఒడంబడిక అనీ, చెబుతూ ఈ సమావేశానంతరం ఒక ప్రకటన చేయబడింది

ఫ్రాంచి ప్రభుత్వంకూడ ప్రధాన సూత్రాలమీద తన అభిప్రాయాలూ, అమెరికా ప్రభుత్వం అభిప్రాయాలూ పూర్తిగా ఏకీభవిస్తున్నాయని చెబుతూ ఇదివరకే ఒక ప్రకటన చేసింది

స్వతంత్రదేశాల పరస్పర సహకారభావానికీ, ప్రధాన విషయాలలో వారికున్న ఐకమత్యానికీ, ఈ ఒడంబడిక నిదర్శనమని ట్రూమన్ అభిప్రాయపడుతున్నట్లు ప్రకటించబడింది

ఆగస్టు 6 న పార్లమెంటు సమావేశము

న్యూఢిల

తెనాలికి విశ్వవిద్యాలయ కమిషన్‌వారి రాక

మంత్రి గోపాలరెడ్డిగారు జూలై 1 న కాలేజీ ప్రారంభించే సూచన

తెనాలి, జూలై 16 ఇక్కడ కాలేజీ స్థాపన విషయమై పరిశీలనలు జరుప ఆంధ్ర విశ్వ విద్యాలయంవారి తరఫున పుయ్యూరు కుమారరాజా రంగయ్యప్పారావు, ప్రొఫెసర్ కె ఆర్ శ్రీనివాసయ్యంగారు, ఎస్ శ్రీనివాసన్, హెచ్ కె దత్తాగార్లు నిన్న పుదయం మద్రాసు మెయిలులో యిక్కడకు వచ్చారు కాలేజీ కమిటీవారు, పుర ప్రముఖులు వారికి స్వాగతమిచ్చారు

కాలేజి నిధికిగాను వసూలై, బాంకులో నిలువవున్న మొత్తాన్ని పరిశీలించి, కాలేజికి తాత్కాలికభవనం ఎన్నుకొనేందుకు గాను కమిషన్ సభలో మునిసిపల్ హైస్కూల్ పాఠశాల, మునిసిపల్ కార్యాలయ భవనాలను సూచించారు సాయంకాలం శాశ్వత భవనం నిర్మించబడను ప్రదేశాలను పరిశీలించేందుకు మునిసిపల్ పర్యటకులు యింజనీరు తదితర ప్రముఖులతో కారులో వెళ్ళి, అన్ని ప్రదేశాలను చూచివచ్చారు రజాకారి బంగళాలో కమిషన్‌వారి గౌరవార్థం అల్పాహారవిందు జరిగింది ఇందు పలువురు నేతలు సీతారామయ్య, పెనేటి సభ్యుడు పనిగళ్ల సత్యనారాయణ, మంతెన వెంకటరాజు, బల్లూరి రాజయ్యచౌదరిగార్లు తదితర ప్రముఖులు పాల్గొన్నారు పురపాలకసంఘం తరఫున చైర్మన్ నన్నపనేని వెంకట్రావుగారు కమిషన్ సభ్యులకు సన్మానపత్రం సమర్పించారు కమిషన్‌కు నాయకత్వం వహించిన పుయ్యూరు కుమారరాజావారు సన్మానానికి సమాధానమిస్తూ మనదేశం వైజ్ఞానికాభివృద్ధిని పొందాలంటే భాషారాష్ట్ర నిర్మాణం జరగాలనీ, భాషారాష్ట్ర నిర్మాణం జరిగితేనే కాని దేశభాషలకు అభివృద్ధికలదనీ అన్నారు తెనాలిలో స్థాపించబోయే కళాశాలలో సమర్థులైన పుపాధ్యాయులను, తగిన వేతనాలిచ్చి రాంచి అర్హులున్న విద్యార్థులకు పుచితి వేతనాలిచ్చి, కాలేజిని పోషించు కోవాలని సూచించారు కాలేజి కమిటీ అధ్యక్షుడు గోగినేని రంగనాయకులు చౌదరిగారు కాలేజి స్థాపనకు భూరి విరాళమిచ్చిన పిల్లలమర్రి రామమూర్తిగారికి పూలమాలలు వేసి తమ కృతజ్ఞత తెలియచేశారు కమిటీ పుపాధ్యక్షుడు పి వి సుబ్బారావుగారు వందనాలు సమర్పించారు

కమిషన్‌వారు ఇక్కడ కాలేజీ స్థాపనకు తమ అభిప్రాయాన్ని తెలియచేశారు జూలై 2 నుంచి కాలేజీ అరంభం కాకలదనీ జూలై 1 న అర్థికమంత్రి విజయవాడ గోపాలరెడ్డిగారు కాలేజీ ప్రారంభోత్సవం జరిపించగలరనీ తెలుస్తున్నది (స్వ వి)

రైతు ఋణసహాయ చట్టం

మదరాసు, జూలై 16: రైతు ఋణసహాయ చట్టము అమల్లోకి వచ్చినప్పటి నుంచి అనగా 1938 మార్చి 22 నుండి 1951 మార్చి 31 వరకు రు 4 కోట్ల 96 లక్షల వరకు ఋణభారము తగ్గించబడిందని ప్రభుత్వం నేడు ప్రకటన చేసింది ఇంతవరకు సుమారు 2 లక్షల 16 వేల రైతులకు పరిష్కరించి ఈచట్టం క్రింద 10 కోట్ల 88 లక్షల రైతు ఋణములు రు 5 కోట్ల 87 లక్షలకు తగ్గించారు ఇదేగాక, కోర్టుల బయట కాలేజ రగిరి తుంటలనీ అవి ఇందులో చేరలేదని కూడ ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది

కలరావ్యాధికి చిట్కా

విజయవాడ, జూలై 15 రామరాజు సత్యనారాయణగారు కలరావ్యాధికి దివుక చిట్కాను సూచిస్తున్నారు

'ఒక తులం మణిశిలను గుడ్డలో మూటగట్టి నున్న పుసిటిలో 24 గంటలు మరగించి శుద్ధి చేయాలి అట్లు భస్మమైన మణిశిలలో 2 తులాల సుంచిగంధం, 2 తులాల అల్లం కలిపి నూరి మాత్రలుగాచేసి, కలరా కలిగినవారికి అరగంటకు ఒకమాత్ర చొప్పున యీయాలి కలరావున్న ప్రాంతంలో ప్రతి వారు 8 రోజుల కొకమాత్ర తాగినచో నివస్తే వ్యాధి పోతుంది'

ఇన్‌వెస్టర్స్ ఎన్‌సైక్లోపెడియా

ప్రకాశకులు కోటారి అండ్‌సన్స్

పోబాసం 267, మద్రాసు 1 వెల రు 20 లు

భారతి దేశపు ఆర్థిక విషయాలను గురించీ, వివిధ పారిశ్రామిక సంస్థలను గురించీ సమగ్రమైన భోగట్టా సేకరించిన గ్రంథం ఇన్‌వెస్టర్స్ ఎన్‌సైక్లోపెడియా ఇది ప్రథమంగా 1936లో దక్షిణ ఇండియాలోని ముఖ్యమైన జాయింటు స్టాకు కంపెనీల భోగట్టా ఇచ్చే కొద్ది పాటి ప్రచురణగా ఆరంభమై జాజాటి వృద్ధిపొంది నేడు 1500ల పేజీల ఉద్గ్రంథంగా వెలువడింది

ఈ గ్రంథం 1950-51 సం పు సమీక్షతో ఆరంభమై, ప్రభుత్వ సెక్యూరిటీలు, బ్యాంకులు, ఫీమా కంపెనీలు, బొగ్గు, దూది, జనపనార ప్లాంటింగు, విద్యుచ్ఛక్తి, ఇంజనీరింగు, పంచదార, రైల్వేలు, షిప్పింగు ఎయిర్ లేన్, సూపర్ మిల్లులు మొదలైన 20 సెక్షన్లగ విభజింపబడింది ప్రతి సెక్షనుకును ముందు దానిని గురించిన సమీక్ష ఇవ్వబడి ఆ విషయమై సెక్షనుకు సంబంధించిన కంపెనీల భోగట్టా ఇవ్వబడింది గవర్నమెంటు సెక్యూరిటీల సెక్షనుక్రింద వివిధ ప్రభుత్వాల ఋణముల గురించి వివరాలు, టాక్సేషన్ అండ్ స్టాంప్ డ్యూటీ సెక్షను క్రింద, వివిధ ప్రభుత్వాల ఇన్‌కంటాక్సు, సూపర్‌టాక్సు విషయాలు, స్టాక్ ఎక్స్ఛేంజి ఎస్పోసిటేషన్ల వివరాలు ఇవ్వబడినవి వివిధ కంపెనీల మానేజింగ్ ఏజంట్ల అకౌంటు పట్టీ విడిగ ఇవ్వబడినది ఆయా శాఖల లేఖగా చూచుకొనేందుకు వీలుగా ఫింగర్‌టిప్ ఇండెక్సు అమర్చబడింది

ఆర్థిక విషయాలను, పెట్టుబడి విషయాలను తెలిసికొన గోరేవారికి ఇది బహు ఉపయోగకరమైన గ్రంథమని నిస్సంశయంగా చెప్పవచ్చును

పసిఫిక్ ప్రాంత రక్షణ సంధి

త్వరలో జరుగుతుందని ఆస్ట్రేలియా రక్షణ మంత్రి ప్రకటన

కరాచి, జూన్ 15 అమెరికా, న్యూజిలాండు, ఆస్ట్రేలియాల మధ్య త్వరలోనే ఒక పసిఫిక్ ప్రాంతపు రక్షణ సంధి జరుగుతుందని ఆస్ట్రేలియా రక్షణశాఖ మంత్రి ఎ మెక్ టైడ్ నేటిరాత్రి ఇక్కడ ప్రకటించారు

లండన్‌లో జరిగే కామన్వెల్తు రాజ్యాల రక్షణశాఖా మంత్రుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం లండన్ వెళ్ళే మార్గంలో ఆయన ఇక్కడికి వచ్చారు

మెక్ టైడ్ ఇంకా ఇలా చెప్పారు -"ఈ సంధి విషయంలో రాయబారాలు జరుగుతున్నవి

"దేశ రక్షణావసరాలకు గాను మూడు సాయుధ బలాలలో మొత్తం 1,87 000 మందిని చేర్చుకోవాలని ఆస్ట్రేలియా ప్రభుత్వము తలపెట్టినది

"లండన్ సమావేశంలో ముఖ్యంగా నైరృతి పసిఫిక్ ప్రాంతపు రక్షణకు సంబంధించిన వ్యవహారాలపై చర్చ జరుగుతుంది ఈ విషయంపై ఆ సమావేశంలో ఒడంబడిక పడుతుందని ఆశిస్తున్నాము"

సింహళప్రభుత్వోద్యోగాలు విదేశీయుల తొలగింపు

బొంబాయి జూన్ 15 సింహళ పౌరులు కాని భారతీయులను, ఇతర విదేశీయులను ప్రభుత్వోద్యోగాల నుండి తొలగించడానికి సింహళ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఇక్కడి జేలాలలోని భారతీయుల జాతీయ కాంగ్రెసు తీవ్రంగా అధిక్షేపించినది

కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పి డి పట్గీ ఈ సందర్భంలో ఇలా ప్రకటించారు — "సింహళంలోని దురదృష్ట వంకులైన భారతీయులను ఇంతటి కష్టనష్టాలకు గురిచేస్తున్న సమయంలో ఉదాసీనం వహించ లేమని భారత ప్రభుత్వం సింహళానికి ఖండితంగా తెలియపరచ వలసియున్నది

"సింహళ మంత్రి గూనసింఘా నిర్ణయం 1948 లో సింహళ ప్రధాని పండిత నెహ్రూకు ఇచ్చిన హామీలకు విరుద్ధం ఇది ఇక్కడి ప్రభుత్వం నిశ్చయంగా కక్షా చర్యకాని అన్యంకాదు'

తూర్పు పంజాబులో గవర్నరు పరిపాలన

(1 వ పేజీ తరువాయి)

పార్టివారు కల సంకాలు అసెంబ్లీలో కాంగ్రెసుపార్టీ ప్రభుత్వం సాగించలేకపోతే, కాంగ్రెసు ప్రతికక్షులందరూ కాంగ్రెసును నిందిస్తూ రాబోయే ఎన్నికలలో ప్రచారం చేస్తారు ఎన్నికలు జరుగబోయేముందర ఇటువంటి కాంగ్రెసు వర్గముల మధ్య తగవులు రాకుండా చేయవలసినదే అభిప్రాయంతో గవర్నరు పరిపాలనను అమలుపరచుట యుక్తమగుతుందు అందువల్ల అటువంటి ఫలితం కలుగకపోతే మీదు మిక్కిలి కాంగ్రెసు పార్టీ అధికారం లో ఎంచకుండా తొలగిపోతే, మతాభిమానపరులు, సంఘ విద్రోహులు మరింత విజృంభిస్తారు

ప్రతికూలవర్గ నాయకులైన భీమసేనసచ్చారు గారున్ను సర్దారు ప్రతాపసింగు, కిరణ్‌బేదీ నేడు యునైటెడ్ ప్రెస్ ప్రతినిధితో మాట్లాడుతు యిలా అన్నారు

భారతదేశ వర్గము వారితో మా వర్గమువారు సమాధానపడుటకు సంభాషణలు జరుపుచున్నారనే వార్త అసత్యము గవర్నరు పరిపాలనను తొలగింపడం మాకు సంతోషకరంగా లేదు

గత మార్చి నెలలో శాసనసభ సంతకము చందుకు ఒక మంత్రిగా నియమించడం, శ్రీమతి కన్నో దేవిని డిప్యూటీ స్పీకరుగా (అసెంబ్లీ ఉపాధ్యక్షురాలుగా) నియమించడం, మంత్రివర్గములోనుండి పృథివీసింగు ఆజాదును తొలగించడానికి నిమ్నల ప్రయత్నంచేయడం, భిన్న కాంగ్రెసు వరములు సమాధానపడక పోవడం, ప్రస్తుత మంత్రివర్గ పతనమువారికి సంఖ్యాబలము చాలా తక్కువగా ఉండడం భార్గవాగారి రాజీనామాకు కారణ భూతమైనవి ఆయనమీద విశ్వాస రాహిత్య తీర్మానమును ప్రతిపాదించుటకు కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు అధికారం యిచ్చింది కాని ఆ విశ్వాస రాహిత్య తీర్మానం స్వల్ప తేడాతో ఓడి పోయింది రెండు వర్గములవారితో చేరిన సమస్త మంత్రి వర్గం ఏర్పడ వలసిన పార్లమెంటరీ బోర్డు కోరింది అందుకు ముఖ్యమంత్రి అంగీకరించ లేదు అందువల్ల ముఖ్యమంత్రిని రాజీనామా యివ్వవలెనని పార్లమెంటరీబోర్డు ఆజ్ఞాపించుట సంభవించింది పంజాబురాష్ట్ర పార్లమెంటరీ బోర్డులోకి మంత్రివర్గ పతనమువారు ఒక్కరైనా ఎన్నుకోబడలేదు

డా॥ భార్గవాగారు 33 సం॥ నుంచి ముఖ్యమంత్రిగా ఉంటున్నారు మధ్య కాలంలో ఒక 6 మాసాలుమాత్రం సాచారుగారు ముఖ్యమంత్రిగా నుండిరి అప్పుడు వీరు భజనాసా మంత్రిగా నుండిరి

కొత్తమంత్రి వర్గమును ఏర్పాటు చేయుటకు గవర్నరుకు సాధ్యం కానియెడల రాజ్యాంగ చట్టంలోని 356 నిబంధన ప్రకారముగా తానే సర్వాధికారమును వహించుచున్నట్లుగా భారత ప్రభుత్వాధ్యక్షులు సమక్ష తెలియ చేయగలడు

బొంగాడపిర్కాలో 10 మంది కరణాల సస్పెన్షన్

భీమవరం, జూన్ 11: ధాన్యకొనుగోలు అధికారులతో తాలూకా బొండాడ పిర్కా గ్రామోద్యోగులు సహకారం చేయుటలేదని 10 మంది కరణములకు డివిజనల్ అధికారుగారు సస్పెన్షను నోటీసులు జారీచేశారు ఈ తాలూకా గ్రామాధికారులు జిల్లాపంపిణీ రిజర్వ్యామము ప్రకారం ధాన్యం కొనగోలుకు గ్రామోద్యోగులు సహకరించకూడదని తీర్మానించి అధికార్లను ప్రత్యేక అలవెన్సును ఇవ్వనందుకు కోరారు ఇంతవరకు ప్రభుత్వమువారు ఏమీ ఎలవెన్సుక్రింద యిచ్చుటకు ఉద్దేశ్యం ఇవ్వలేదు (స్వ వి)

ఆంధ్రరాష్ట్ర నిర్మాణము తెలంగాణా

డాక్టర్ పట్టాభిగారి అభిప్రాయం

మదరాసు, జూన్ 17 "తెలంగాణా వారు తమంతతాము ఆంధ్ర రాష్ట్రములో చేరటకు ఇష్టపడినపుడల పరమ సంతోషమనియు, సర్వ సంతృప్తి కరమనియు, చెప్పి ఒకవేళ వారువారాక అక్కడే విడిపడిపోతే రెండు ఆంధ్ర రాష్ట్రములు రావచ్చునని నేను చెప్పినమాటనిజమే అంతేగాని వారిని మనలో కలవమన్నట్లు నేను ఎప్పుడూ చెప్పలేదు కలవటం కలవకపోవటం వారి యిష్టం అంతేగాని మీరు రావలసిందని, కలవవలసిందని మాత్రము ఇతరులు చెప్పుట సత్యము కాదని చెప్పాను ఇప్పటికినీ నా అభిప్రాయము అదే నని డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య గారు మూడిలి ఖరితో అన్నారు

హైదరాబాద్ ఆంధ్రులను ఆంధ్ర రాష్ట్రములో కలుపుకొనవలసరము లేనట్లున్నా, వారు అక్కడనే విడిపోతే ఆంధ్రులకు రెండు ఆంధ్ర రాష్ట్రములు వచ్చునని యీమీరేమో చెప్పినట్లు శ్రీ మాడపాటి రామచంద్రరావుగారు ఇవల ఇస్తూవున్న ఉపన్యాసములలో చెపుతున్నారు ఇందులో నిజమేమని అడుగగా డాక్టరుగారు పై సమాధానమిచ్చారు

ఈసందర్భంలో డా॥ పట్టాభిగారు ఇంకా ఇలా అన్నారు పనుకటికి తూర్పువాళ్లు ఏలూరు ప్రాంతాలకు పనిపాటలకై వచ్చి నప్పుడు అప్పన్నా ఎక్కడికి పడుతున్నావని అడిగితే "నెర్వస్ పడుతున్నాను బాబు అని జబాబు చెప్పేవారు" "నెర్వస్ పడ్డప్పుడు ఒకమాటు కనిపించు" అని చెపితే "ఏమి ఇస్తావుబాబు అని అడిగేవారు" పని వున్నదీ లేనిది ఎంతపక్కా ఏమి ఇవ్వాలో తెల్పుకోవలసిన సమయం, తెల్పుకొను ప్రశ్న ముందు వుండేగా ముందర్లోనే ఏమి ఇస్తావుబాబు అని అడగటం అనేది కొందరి పైజాను రాయలసీమను ఆంధ్రులో చేరమని అడిగితే కలిగిన సందర్భములు అన్నియు ఒక పడంబడికలో ఏర్పాటు అయినవా తెలంగాణా వారిని చేరమని అడగటమునకు కొన్ని కష్టములున్నవి వారు మూడు భాషా ప్రాంతములు కలిసియున్న ఒకభాగమువారు వారు పస్తు సంతోషమే కాకపోయినా విచారములేదు ఎందుచేతనే ఎల్లాగు మూడు ప్రాంతముల వారూ కలిసివుండరు విడిపోవుట నిశ్చయమే విడిపోతే ఆంధ్రరాష్ట్రము మరొకటవస్తుంది మనూరు కోటిజనాభా వుంటాడు కోటి జనాభావుంటే ఆంధ్రరాష్ట్రం ఒకటి రెండు కోట్ల జనాభావుంటే ఆంధ్రరాష్ట్రం మరొకటి ఏర్పడుతాయి అదేగాక మదరాసు నగరము ప్రత్యేక రాష్ట్రముగ ఏర్పాటు అయినట్లయితే ఇది మూడవరాష్ట్రి మారుతుంది

ప్ర: అయితే మదరాసు మాటతీసుకొని వచ్చారు ఈ మధ్యనున నగరంలో 45% ఆంధ్రులు వున్నారనేదాని సంగతి ఏమిటి?

స ఆ విషయము ప్రతికలవారికి తెలియాలి గాని నాకు ఎట్లా తెలుస్తుంది ఇక్కడ అంతెలు యేమిటో, దామాపాలు ఏమిటో నిమ్న తులు ఏమిటో నాకు తెలియదు 45% మాట నిజమైతే అంతెలప్రకారమును ఎవరు తగ్గించ కలరు

ప్ర ఈ మధ్యను భాషాప్రయుక్త రాష్ట్ర విభజన సందర్భమున రెండుపార్టీల ప్రభావ మంత్రివర్గపు రాయబారిను పల్లిపట్లు పత్రికల్లో పడ్డది దాని సంగతి ఏమిటండీ?

స: దానిలో మొదటి రాయబారమువారు వెళ్ళివచ్చిన తరువాత అసంగతి పత్రికలలో మా పేరు నా పేరు తెలియదు పెట్టినపనం కతి రెండవది వెడుతున్నారని తెలుసునుగాని అనుకున్న వేళకు పార్లమెంటు జరుగుచున్నందున వెళ్ళి వేళకు నేను లేకపోయాను సభలో వుంటే పిలిచే వారేమో,

ప్ర అయితే ఫలితము ఏమిటి?

స ఫలితము ప్రత్యక్షముగ నాకు తెలియదు, వెళ్లినవారి నుండి తెలుసుకుంటే బాగుంటుంది శ్రీ కళా వెంకటరావుగారు వస్తారు వారిని కనుక్కుంటే ప్రత్యక్ష సాక్ష్యము వస్తుంది నా వినికిడి సాక్ష్యము కోర్టులలోఒప్పుకోరు పత్రికలలోనూ అంతే

ప్ర: ప్రధానమంత్రి నిశ్చితమైన సూచనలు చేయ వలసిందిగ అడిగినట్లు తెలిసింది "నిశ్చితమైన సూచన"లంటే మీ అభిప్రాయమేమి?

స: నిశ్చితమైన సూచనలంటే సరిహద్దు కమిషన్ తప్ప రెండవదిగా నాకు కనిపించదు ఈమధ్య డాంగ్ ప్రాంతము గుజరాతీ జిల్లా అయిన సూరత్‌లో చేరవలెనా, మహారాష్ట్ర జిల్లా అయిన నాసిక్‌లో చేరవలెనా, అనే ప్రశ్న వచ్చినప్పుడు ఎన్నికలకు సంబంధించి వంతి వరకు ముగ్గురు పంచాయతీదార్ల సిఫార్సు పనుసరించి తేల్చబడింది ఎన్నికలకు సంబంధించి వంతివరకు నాసిక్‌కు చేర్చబడింది మహారాష్ట్రులు సంతోషించారు గుజరాతీలు తటస్థంగా వున్నారు కాని సమకారబుద్ధితో ప్రవర్తించారు అల్లాగే మన ప్రాంతములలో గూడి నిష్పక్షపాతి బుద్ధి కల్గి నట్లయితే, నిష్పక్షమయిన తీర్పు నిచ్చువట్లయితే ముగ్గురు న్యాయమూర్తులను నియమిస్తే సరిహద్దు తగాదాలు సమసిపోతవి ఇదే మౌకాలుపెట్టు అసైన లేరే

ఇంజేప్రాంతంలో కమ్యూనిస్టుల తీవ్ర ప్రతిఘటన

కొరియా యుద్ధరంగం, జూలై 17 యాంగ్డూ, ఇంజే ప్రాంతాలలో కమ్యూనిస్టు సైన్యాల సమితిబలాలను తీవ్రంగా ప్రతిఘటించినది కమ్యూనిస్టు సైన్యం ఈ రోజు ప్రకటించినది సమితిబలాలు రెండు వారాలుగా ఈ రంగంలో ముందంజ వేయలేక పోతున్నవి పనుహ్వాసకు తూర్పుదిశగా సమితి బలాలు నిన్న కొలదిదూరం మాత్రమే పురోగమించినవి

88 శతాంశాలకుకు ఉత్తరంగా ఉన్న రంగాలన్నిటిలో సమితి బలాలు జాడిని కమ్యూనిస్టు సైన్యాలు విజయవంతంగా నిరోధించినట్లు ఉత్తరకొరియా ప్రకటించినది.

కిసాన్ మజ్దూర్ ప్రజా పార్టీ ఎన్నికల ప్రణాళిక

సర్వసభ్య సమావేశామోదం

పాట్నా, జూన్ 17 ఈవేళ ప్రొద్దున యిక్కడ అంజుమాన్ ఇస్లామియా హాలులో ఆచార్య కృపలానీగారి అధ్యక్షతన జరిగిన రాజకీయ సమావేశంలో కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ నిబంధనావళి ముసాయిదా యేకగ్రీవంగా ఆమోదించబడింది కె ఎమ్ ఎ పార్టీ లేదా ప్రజాపార్టీ అనేపేరుతో యీ విధంగా ఈవేళ దేశంలో ఒక కొత్తరాజకీయ పక్షం అవతరించింది

ఈవేళ జరిగిన యీ సర్వసభ్య సమావేశంలో పార్టీ సభ్యత్వస్వరూపం కూడా ఆమోదించబడింది

ఈ సభ్యత్వ పత్రంలోని నిబంధనలనుబట్టి పార్టీలో సభ్యుడైన ప్రతివ్యక్తి శాంతి యుతమైన మార్గలో ప్రజాస్వామ్యసూత్రి బద్ధమైన స్వతంత్ర సమాజాన్ని నిర్మించడానికి కృషి చెయ్యాలి, ప్రజా పార్టీలో సభ్యులైనవారు ఏ యితర రాజకీయ పక్షంలోన సభ్యులుగా చేరకూడదు

పార్టీ నిబంధనావళిలోని కొన్ని ప్రధాన సూత్రాలు మాత్రమే నేటి సమావేశంలో ఆమోదించ బడినాయి, నిబంధనావళిలోని తక్కిన సూత్రాలు, యింకా తీయరు కాలేదు కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ ఎన్నికల ప్రణాళికకూడ నేటి సమావేశంలో ఆమోదించ బడింది

పశ్చిమ బెంగాలు మాజీ ప్రధానమంత్రి డా॥ పి సి ఘోష్‌గారు ఎన్నికల ప్రణాళికను ఆమోదించ వలసిందని తీర్మానం ప్రతిపాదిస్తూ, ఎన్నికల ప్రణాళికలో అయినవీ, కానివీగాక ఆచరణ సాధ్యమైనవి మట్టుకే తాము చేర్చామనీ, కాంగ్రెసు తెరమరుగు ప్రవర్తిస్తున్నందు వల్లనే, అప్రతిష్ట పాలైందనీ అన్నారు పొలం పాగుచేసే వారికే పొలానికి యజమాని కావాలి అనీ, భూమిని అందరికీ న్యాయంగా పంపకం చెయ్యాలనీ అన్నారు ఉత్తర ప్రదేశ్ ప్రజాకాంగ్రెసు నాయకుడు శ్రీ కృష్ణదత్త పాలివాల్ గారు మాట్లాడుతూ బ్రిటిషువారు జరిగించిపోయిన పరిపాలనా వ్యవస్థనే యింకా పట్టుకునిపాకులాడితే ప్రయోజనం లేదనీ, దానిని ఆమూలాగ్రంగా సంస్కరించటమే తిమపార్టీ లక్ష్యం అనీ అన్నారు

ప్రజాపార్టీ అవతరణ

పాట్నా, జూలై 16 విశాలమును, బహిరంగమును అగు యిక్కడి గాంధి మైదానంలో జరిగిన యావద్భారత రాజకీయ మహాసభలో ఆచార్య కృపలానీగారు కిసాన్ మజ్దూర్ ప్రజాపక్షమును యథావిధిగా ప్రారంభించారు దేశమునందలి అన్నిప్రాంతాలనుండి వచ్చిన 800 మంది ప్రతినిధులు, ఇరువురలో కాంగ్రెస్‌లో చేరియుండినవారు కృపాలానీగారికి అండగానిలిచారు ఈ పార్టీని స్థాపన్తూ ఆచార్యులు చేసిన ప్రకటనను 20 వేలమంది ప్రజలు విన్నారు "ఇట్టి పక్షాన్ని యేర్పరచడం యొంతకష్టమో కాంగ్రెస్ కార్యదర్శిగా బహుకాలమున పనిచేసిన నాకు తెలియును మనకు సాధనసంపత్తి తక్కువ కాంగ్రెసుకు సాధనసంపత్తి పుష్కలము కాని మనము నూతనోత్సాహం పూరితులము మిగిలిందనా ప్రజలు చేయవలసివుంది" అని ఆచార్యుడు తన అధ్యక్షోపన్యాసాన్ని చదవడానికి ముందు చెప్పారు పనిలో పనిగా పరిచిత మిత్రులు శ్రీ ప్రకాశం పి సి ఘోష్, పటేల్, దామోదరమీనన్, శ్యామల్ దాస్ గాంధి, తేలప్పన్, సైదాన్ గిన్యాసి, త్రిలోకసింగ్, రాంనారాయణ్ సింగ్, శివలాల్ సాక్సేనా, భట్టాచార్యా, పాటిల్, సుహామాయాప్రసాద్ సింగ్ మున్నగువారు కూర్చుండియుండిరి శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గారు సభా కార్యక్రమాన్ని పీఠిస్తూ కూర్చుండిరి

విషయనిర్ణయ సభ చర్చలు

నేడు ప్రజాపార్టీ విషయ నిర్ణయ సభలో పార్టీ ప్రణాళిక ముసాయిదా విచారణకు వచ్చినప్పుడు వైదేశిక విధానము, దేశములో యిదివరలేవున్న విదేశీయ పెట్టుబళ్ళు, కంట్రోళ్ళు, మద్యపాన నిషేధము మున్నగు విషయములపై సర్చ జరిగెను పార్టీ ప్రణాళికను స్పష్టం చేయడానికి ప్రతినిధులు కొన్ని మార్పులు సూచించారు ఈ విషయాలన్నిటిపైనా ఆచార్య కృపాలనీగారు తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు ఆయన అభిప్రాయాన్ని ప్రతినిధులు శిరసావహించారు

కృపలానీకి జయప్రకాశ్ తోడ్పాటు

భారతదేశ పునర్నిర్మాణంలో శ్రీ త్రిగా పాలిత సైనికసామ్యవాద పార్టీ ప్రజాపక్షానికి పోషకపక్షం పార్టీ సంపూర్ణంగా తోడ్పడుతుందని శ్రీజయప్రకాశ్ నారాయణ్ గారు ఆచార్య కృపలానీగారికి వాగ్దానం చేశారు ఆచార్య కృపలానీ ఆహ్వానముపై శ్రీజయప్రకాశ్ గారు పార్టీమహాసభలో ఉపన్యసిస్తూ చిక్కట్లో తడువుళ్ళాడుకుంటున్న దేశానికి ఆచార్య కృపాలనీ నూతన బలము నూపారని అన్నారు ఇందువల్ల దేశములాభపడుతుందని శ్రీజయప్రకాశ్ గారు ఆశించారు శ్రీజయప్రకాశ్ గారి ప్రకటనకు సభ బాగు హర్షము వెలిబుచ్చారు

పరిశ్రమలను జాతీయం చేసేవిషయమై కృపలానీ అభిప్రాయాలు

పాట్నా జూన్ 16 పరిశ్రమలన్నీ ప్రభుత్వం వారి చేతులలో వుంటే యెడల నియంతృత్వరాజ్యం యేర్పడుతుందని ప్రజాపక్ష ప్రణాళిక నిన్నరాత్రి విషయ నిర్ణయ సభలో చర్చకు వచ్చినప్పుడు ఆచార్య కృపాలనీగారు చెప్పారు పరిశ్రమలను సాంఘికం చేయడానికి నాకు ఆక్షేపణలేదు కాని అన్ని పరిశ్రమలను పూర్తిగా జాతీయం చేసేయెడల జాతీయ పెట్టుబడిదారీ వ్యవస్థ యేర్పడుతుంది పరిశ్రమలను జాతీయం చేయాలనే ప్రసంగం యిప్పటిదికాదు చిరకాలం నుండిపరిశ్రమలను జాతీయం చేయాలని గగోలు పెడుతున్నారు కాని అది పాటబడిపోయింది పరిశ్రమలను జాతీయం చేయాలని యిప్పుడెవ్వరూ కోరడంలేదు అని ఆచార్య కృపలానీగారన్నారు

రాష్ట్రవ్యాప్త చేనేత సత్యాగ్రహ ప్రారంభం

మద్రాసులో 44 మంది అరెస్టు

చీరాల జూన్ 16 గుంటూరుజిల్లా చేనేత కాంగ్రెసు కార్యవర్గంవారి తీర్మానం మేరకు నేటి వుదయం 200 మంది చేనేత సత్యాగ్రహులు సుదంటి చంద్రశేఖర రావుగారి నాయకత్వాన యీపూరుపాలెంనుండి బయలుదేరి మ॥ 1 గంటకు స్థానిక డిప్యూటీ తిసీల్దారు కార్యాలయానికి చేరుకొన్నారు ఆవరణలో చేరి 5 నిమిషాల కొకసారి చొప్పున చేనేత నినాదాలు చేయనారంభించారు డిప్యూటీ తిసీల్దారు బి రాజారావుగారు గుంటూరుజిల్లా చేనేత కాంగ్రెసు కార్యదర్శి ఆకుల కోటయ్యగారిని ఎలిచి చేనేత వారు చేస్తున్న ధ్వనివల్ల కోర్టు కార్యక్రమానికి భంగమౌతున్నదనీ, వీరం దరూ ఆక్కడినుండి వెంటనే వైదొలగాలనీ ఆజ్ఞ శించారు కోటయ్యగారు అంగుకు నిరాకరించారు జిల్లాబోర్డు సభ్యుడు షేక్ హుస్సేన్ గారు, తదితర పానుఘాతిపరులు కూడా ఆక్కడే వున్నారు సాయంకాలం 5 గంటలకు సత్యాగ్రహం నినాదాలు విరమించి, చేనేత వారందరూ తిరిగిపోయారు ఇంతి వరకూ పోలీసులు జోక్యం కల్పించుకోలేదు

తెనాలి

ఇక్కడ 50 మందితో చేనేతవారి సత్యాగ్రహ ప్రదర్శనాలు యీ 16 నుండి ఆరంభమైనాయి ప్రతిరోజూ యీ ప్రదర్శనాలు జరుపుతూనే వుండాలనే చేనేతవారు నిశ్చయించుకొన్నారు

రాజమండ్రి

ఈ తాలూకాలోని చేనేత పారిశ్రామికులు 16వ మార్చాల్ జరిపారు చేనేత సత్యాగ్రహ పానుఘాతి సూచకంగా స్థానిక మార్కెటు వీధిగా మూసివేశారు పట్టణ చేనేత కాంగ్రెసు అధ్యక్షుడు కనకం అప్పల భ్యామిగారి నాయకత్వాన సుమారు వేయిమంది పురోగింపు బయలుదేరింది ఊరేగింపుకు ముందు జల్లా చేనేత కాంగ్రెసు అధ్యక్షుడు ఇనుమర్తి వీరభద్రరావుగారు సత్యాగ్రహులను ఆశీర్వదించారు ముఖ్య వీధుల గుండా పడచిన ఊరేగింపు మ॥ 12 గంటలకు సబ్‌కలెక్టరుగారి కార్యాలయం వద్ద చేరి నినాదాలు చేశారు కార్యాలయంలో రిజర్వు పోలీసులు వున్నా, వారు శాంతియుతంగా కొనసాగుతున్నా యీ సత్యాగ్రహ ప్రదర్శనలో జోక్యం చేసుకోలేదు 8 గంటలకు కలెక్టరు కార్యాలయం వదలి పూరేగింపు పురవీధులలో తిరిగి 5 గంటలకు శిబిరం చేరుకొన్నారు

ప్రొద్దుటూరు

డి కె వర్మాగారు 16 వుదయం ఇక్కడ సత్యాగ్రహ శిబిరం ప్రారంభించి జంగారామస్వామిగారి నాయకత్వాన బయలు దేరిన సత్యాగ్రహ దళాన్ని ఆశీర్వదించారు 116 మంది పాల్గొన్న యీ సత్యాగ్రహదళం వారు 12 గంటలకు పూరేగింపుగా వచ్చి శాలూకా ఆఫీసు వద్ద చేరుకొన్నారు చేనేత నినాదాలు చేస్తూ తిసీల్దారు గారికి వినతి సమర్పించారు చేనేత వారి కోర్కెలను ప్రభుత్వానికి తెలియచేయుదుమని అధికారిగారు అన్నారు సత్యాగ్రహము 8 గంటల నుండి మళ్ళీ ఊరేగింపుగా వెళ్లి 5 గంటలకు శిబిరం చేరుకొన్నారు

నెల్లూరు

ఈ 16వ స్టోన్‌హౌస్ పేటలోని శిబిరం వద్ద బయలు దేరిన 800 మంది చేనేత సత్యాగ్రహులు మ॥ 11గం లకు కలెక్టరు కార్యాలయం వదకు చేరారు ఆక్కడ 5 నిమిషాల కొకసారి చొప్పున చేనేత నినాదాలు చేశారు 11 మంది సత్యాగ్రహులున్న ముఖ్యదళం అనేటి పద్మనాభయ్యగారి నాయకత్వాన నడచింది పట్టణమంతటా పోలీసు పహరా పెట్టినప్పటికీ అరెస్టులేమీ జరుగలేదు

మద్రాసులో 44 మంది చేనేత సత్యాగ్రహుల అరెస్టు

మద్రాసు, జూన్ 17: నేడు సెక్రటేరియటువద్ద సత్యాగ్రహం చేయటానికి చాకలిపేట శిబిరంనుండి శ్రీయుతులు పి మునవాలయ్యశెట్టి, కె ముపలయ్య, పి పెరుమాళ్ల చెట్టిగార్ల నాయకత్వమున బయలుదేరిన 8 దళాల (మొత్తం 88 మంది) చేనేతవారిని పోలీసులు అరెస్టుచేశారు. కె నాగమాంబగారి నాయకత్వాన బయలుదేరిన 11 గురు స్త్రీ సత్యాగ్రహులను కూడా తిరువ

గవర్నమెంటు ఓరియంటల్ మాన్యుస్క్రిప్టు లైబ్రరీ మద్రాసు-5

(Govt Oriental Ms Library Madras 5)

ప్రభుత్వమువారి ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారము

త్రాళపత్రములపైగాని, కాగితములు మొదలైన వాటిపైగాని వ్రాయబడిన ప్రాచీన గ్రంథములను సంరక్షించి వాటిని భద్రపరచుటకు లైబ్రరీ క్యూరేటరుగారు తగిన ఏర్పాటులు చేయుదురు పదరు గ్రంథములు కలవారు పై గ్రంథాలయమునకు తమ వద్దనున్న లిఖిత గ్రంథములను ఉచితముగా నిచ్చుటకు గాని, అమ్ముటకు గాని పై లైబ్రరీలో తమ గ్రంథములను కాపీచేసికొనుటకు చేబదులుగా గాని పంపించుట కనుమతించగలవారు పై లైబ్రరీ క్యూరేటరుగారికి తెలియపరచవలసినదిగా కోరడమైనది. విలువగల ప్రాచీనలిఖిత గ్రంథముల ఆచూకీ తెలిసిన యెడల క్యూరేటరుగారే స్వయముగా ఆయా గ్రంథములు కలిగియున్నవారితో ఉత్తర ప్రత్యుత్తరములు జరిపెదరు. లిఖిత గ్రంథసేకరణకై క్యూరేటరుగారికి తోడ్పడినవారికి యథోచితముగా "కమిషను" ఇవ్వబడును.

శ్రీ కోనసీమ కళాశాల

అమలాపురము

ఈ దిగువ నుదహరించిన ఉద్యోగములకు అర్హులగు వారినుండి దరఖాస్తులు కావలెను

(అ) ప్రిన్సిపల్ —వేతనము నెలకు రు 300 25 450 లు

(ఆ) (1) లెక్చరర్లు —(i) ఇంగ్లీషు, (ii) తెలుగు, (iii) హిస్టరీ, (iv) కామర్సు, (v) గణితము, (vi) ఫిజిక్సు, (vii) కెమిస్ట్రీలలో

(2) ట్యూటర్ —ఇంగ్లీషులో

(3) ఫిజికల్ డైరెక్టర్

(4) పండితులు —(i) సంస్కృతము, (ii) హిందీలలో

(5) డెమన్‌స్ట్రేటర్లు —(i) ఫిజిక్సు (ii) కెమిస్ట్రీలలో

పతిభత్యియులు, ఆంధ్రా యూనివర్సిటీ స్కేల్సు ప్రకారము

(ఈ) దరఖాస్తులు ది 25 6-1951 లోగా కార్యదర్శికి చేరవలెను. దరఖాస్తుదార్లు తమ దరఖాస్తుకాపీ కరదానిని వాత్రేదు నందలి ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రారుగారికి అందజేయవలెను

(ఉ) దరఖాస్తు చేయువారు అవసరమైనచో తమ స్వంతఖర్చులపై స్వయముగవచ్చి మాట్లాడుటకు పంపిన్దులై యుండవలెను. పరా పూర్వానుభవము గలవారికి హెచ్చు ప్రాధాన్యత యొసంగబడును

గుమ్మిడిదల రామచంద్రరావు,
కార్యదర్శి

శ్రీ కోనసీమ కళాశాలకమిటీ, పేరూరు, అమలాపురం తాలూకా, 11-6-1951

శ్రీ కోనసీమ కళాశాల

అమలాపురము

1 ది 21-6-1951 నుండియు విద్యార్థులను చేర్చుకొందురు

2 కార్యదర్శికి వ్రాసినచో దరఖాస్తు ఫారములను బడయవచ్చును

3 పాఠ్య విషయములు

ఇంటర్మీడియేట్ (జూనియర్)

I భాగము ఇంగ్లీషు

II భాగము తెలుగు లేక సంస్కృతము లేక హిందీ

III భాగము : (i) గణితము, ఫిజిక్సు, కెమిస్ట్రీ

(ii) బ్రిటిష్‌చరిత్ర, భారతచరిత్ర, బ్యాంకింగ్

(iii) బ్రిటిష్‌చరిత్ర, భారతచరిత్ర, తెలుగు లేక సంస్కృతము లేక హిందీ

(iv) కామర్సు, అకౌంటెన్సీ బ్యాంకింగ్

(v) గణితము, అకౌంటెన్సీ బ్యాంకింగ్

(vi) భారతచరిత్ర, ప్రపంచచరిత్ర, సివిక్స్

(vii) భారతచరిత్ర, చరిత్ర, ఉన్నతిభాష

4 M P C శాఖలో 32 స్థానములు మాత్రమే యున్నవి. ఫలయోగాలు వెంటనే దరఖాస్తులు పంపవలెను

గుమ్మిడిదల రామచంద్రరావు
కార్యదర్శి

శ్రీ కోనసీమ కళాశాల సంఘము, పేరూరు, (వయా) అమలాపురం, 11 6-1951

క్రిక్కిరిసిన 16 వ వారము
జనతా టాకీస్‌లో (పల్లవరం)

సంసారం

ప్రజలు కోరినందున
శుక్ర 3 ఆటలు మ 2, సా 6, రా 10 గం

కులనిష్పత్తి జి ఓ స్థానే వృత్తులవారీ జి ఓ

మద్రాసు ప్రభుత్వానికి వెనుకబడిన జాతులసంఘ కార్యవర్గ సలహా

తెనాలి జూన్ 10 ఆంధ్రరాష్ట్ర వెనుకబడినజాతులసంఘ కార్యవర్గ సమావేశంనిన్న యిక్కడ జేవరకొండ హనుమంతరావుగారి అధ్యక్షతను జరిగింది. వెనుకబడినజాతులవారి కోసం రాజ్యాంగాన్ని సవరింప ప్రయత్నం చేసిన మద్రాసు ప్రభుత్వాన్ని అభినందించారు. కర్నూలు జి ఓ ప్రత్యామ్నాయంగా మద్రాసు ప్రభుత్వంవారు మరొక జి ఓ ను తయారు చేయుటకుగాను జరపుతున్న సన్నాహాలను గ్రహించి ఈ కార్యవరమువారు జనవిప్పత్తియే ప్రాతిపదికగాగల ప్రాతిభ్యం వుండాలనే తమ కోర్కెను పునరుద్ఘాటించారు. కులాలవారీ జి ఓ స్థానే వృత్తులవారికి జి ఓ ను ప్రవేశపెట్టమనీ, మొత్తం స్థానాలలో 50% వెనుకబడిన జాతులవారికి ప్రత్యేకించమని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వమువారితో ఈ సూత్రాలపై చర్చలు జరిపేందుకు అధ్యక్షు కార్యదర్శులు ఉరిటి రామయ్య, పగిడాల లక్ష్మయ్య, అన్నం ఆదినారాయణగార్లతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకొన్నారు. మద్రాసు ప్రభుత్వంవారు అంగీకరించిన వెనుకబడిన జాతుల జాబితాను రాజ్యాంగ సవరణలను కూడా, అఖిలభారత స్థాయిలో అన్వయించుటకు వీలుగా భారతి రిపబ్లికన్ అధ్యక్షునికే ఒక అర్జీను జారీ చేయించమనికోరుతూ ఒక తీర్మానం చేశారు. చెన్నేతవారు ఈ 16 నుండి రాష్ట్రవ్యాప్త సత్యాగ్రహం చేయనున్నందున, ఈలోగానే వారి సమస్యను పరిష్కరింప ప్రభుత్వం పూనుకోవాలని అన్నారు. తమసంఘ ఎన్నికల ప్రణాళిక చిత్తుపాఠమును ఆమోదించి, ముద్రింప నిశ్చయించుకొన్నారు. (స్వ వి)

గుంటూరులో దొంగవ్యాపారుల అరెస్టులు

గుంటూరు, జూన్ 14 దొంగవ్యాపారనిరోధకశాఖ సర్కిల్ ఇన్‌స్పెక్టరుగారు పొగాకు బారన్లలో దాచివుంచిన 12 టన్నుల ఇనపను పట్టుకొన్నారు. ఈ సరకును ఇక్కడి దొంగమార్కెటులో విక్రయించే వుద్దేశంతో కలకత్తానుంచి తీసుకొని వచ్చినట్లు తెలుస్తున్నది. ఈ సందర్భంలో ఇద్దరు స్థానిక ఇనుప వ్యాపారులు అరెస్టు అయినారు. పోలీసు దర్యాప్తులు సాగుతున్నాయి.

స్వంత వుపయోగానికని సంపాదించిన ఒక టన్ను యినుమును హెచ్చు వెలలకు అమ్మవచ్చునని ఇనుప వ్యాపారి పద్దుపుస్తకాలను కూడా స్వాధీనం చేసుకొన్నారు.

ఏటుకూరు ఆసామికి చెందిన 15 బస్తాల ధాన్యం, గుంటేసుంటలో దాచబడివుండగా సుందరంగారు దానిని కనుగొని, యజమానిని అరెస్టుచేశారు.

రు 48 లకు అమ్మవలసిన కేసరిలబస్తా రు 70 కి అమ్మిన చేరానికి ఈవూరిలోని ఒక పెద్ద పిండిమర యజమానిని కూడా అరెస్టు చేశారు.

తూర్పుకృష్ణా జిల్లాలో పంచాయతీ ఎన్నికల కార్యక్రమం

బందరు, జూన్ 12 కొన్ని తాలూకాలలో జరుగవలసిన పంచాయతీ (కాంగ్రెసు) ఎన్నికల కార్యక్రమాన్ని తూర్పు కృష్ణా జిల్లా కాంగ్రెసు సంఘంవారు దిగువ విధంగా నిర్ణయించారు. తమ సంఘ కార్యాలయ కార్యదర్శి మల్లి వెంకటేశ్వరరెడ్డిగారిని ఎన్నికోద్యోగిగా నియమించారు.

కైకలూరు తాలూకా చేవూరు 8 స్థానాలకు నడాలి బంగళాలో ఈ 17 వ దరఖాస్తులు గుడివాడ తాలూకాలో 10 సీట్లకు చవుటపల్లిలో గుడివాడతాలూకా కాంగ్రెసు ఆఫీసులో ఈ 18 వ, దివితాలూకాలో 7 సీట్లకు పులిగడ్డలోని బంగళాలో ఈ 19 వ దరఖాస్తులు స్వీకరించి పరిశీలిస్తారు. ఎన్నికలు ఈ మూడు కేంద్రాలలోనూ రహస్యగా ఈ 28 29 30 లలో జరగవలవు.

అంగలూరులో గ్రామ అభివృద్ధి సంఘం

గుడివాడ, జూన్ 11 ఈ తాలూకా అంగలూరులో గ్రామాభివృద్ధి సంఘము నెలకొల్పబడింది. దీనికి అధ్యక్షుడు - దుగ్గిరాల త్రివిక్రమరావు, ఉపాధ్యక్షుడు — లోయర్ రామకృష్ణరావు, కార్యదర్శి, సహాయ కార్యదర్శి - చెఱ్ఱోలు సుబ్రహ్మణ్యం కోశాధికారి —త్రిపురకవి పట్టాభిరామయ్య గారలు. ఇంకా 10 మంది గల ఒక కార్యనిర్వాహకవరం ఏర్పాటు అయింది. ఇప్పటివరకు 600 మంది సభ్యులు చేరారు. గ్రామ స్వరాజ్యము, గ్రామ సౌభాగ్యము కొరకు కృషి సల్పుటే దీని ముఖ్యోద్దేశ్యములట. (స్వ వి)

ధర్మాజిగూడెంలో హైస్కూలు

ధర్మాజిగూడెం, జూన్ 14 ధర్మాజిగూడెంలో మాగంటి సీతారామదాసు హైస్కూలును 1951 52 నుంచే ప్రారంభింపచేయ ప్రభుత్వమువారు అనుమతి యిచ్చారు. పాఠశాల ప్రారంభోత్సవం ఈ 19 వ జరుగుతుంది. 1 నుండి 4 వ ఫారము వరకు విద్యార్థులను చేర్చుకొంటారు.

యేసు నరావతారము

దేవుడు వారి అపరాధములను వారిమీద మోపక క్రీస్తునందు లోకమును తనతో సమాధాన పరచుకొనుచున్నాడు మన మాయనయందు దేవుని నీతియగునట్లు పాపమెరుగని ఆయన మనకొరకు పాపముగా చేసెను (II కొరింథి 5 18 21) దేవుడు యేసుక్రీస్తు పేర నరావతారమెత్తుటకుగల యుద్దేశమును దాని భావము విందు తేలవాడైయుండి దేవునితో సమానముగా నుండుట గాని మనుష్యుల పోలికగా పుట్టి దాసుని రీతిగా చేసుకొనెను యేసు మనవంటివాడే. దేవుడు క్రీస్తునందు లోకమును సమాధానపరచి తుచ్ఛగా నిలిచి పాపమును తీసివేయుచున్నాడు సమాధానము పాపమువలన చెడిపోయెను క్రీస్తు మరణ శిక్షించి సమాధాన మార్గమును తెరచెను కాబట్టి యేసుక్రీస్తు శరీరధారియై వచ్చెనని యే ఆత్మ ఒప్పుకొనునో అది దేవుని సంబంధమైనది అని చెప్పబడి నూతన నిబంధనలో వ్రాయబడియున్నది.

దీని నీవు విశ్వసించవా? ప్రశ్నలు దిగువ అడ్రెసుకు వంపించండి

"The Roses" Kotagiri (Nilgiris)

వివిధ ప్రాంతాలలో ప్రజాపార్టీ సభలు

పొంపేట జూన్ 11 సోంపేటతాలూకా పట్టణ ప్రజాపార్టీ కార్యకర్తల సమావేశం ఈ 9వ తుకలాపు లక్ష్మణదాసుగారి అధ్యక్షతను జరిగింది. త్రిపురనేని రాఘవదాసుగారు సభను ప్రారంభించారు. గౌతు లచ్చన్నగారు ప్రజాపార్టీ ఆశయాలను గూర్చి ఉపన్యసించారు. భిన్నాదుల లక్ష్మీనారాయణగారు అధ్యక్షుడుగా తాలూకా ప్రజాపార్టీ కార్యవర్గాన్ని, సిందిరి రామస్వామిగారు అధ్యక్షుడుగా పట్టణ ప్రజాపార్టీ కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు.

పార్వతీపురం తాలూకా

పార్వతీపురం తాలూకా సోమినాయుడువలస గ్రామంలోను, విక్రాపురంలోను ఈ 9వ చీకటి పరశురామ రాయుడుగారి అధ్యక్షతను బహిరంగ సభలు జరిగాయి. గొల్లా నూర్యనారాయణ, పల్లి శివన్నాయుడుగార్లు ప్రజాపార్టీ స్థాపనావశ్యకతను వివరించారు. విక్రాపురంలో కలిగి సంగమ నాయుడుగారు, మరి 14 మందితో ప్రజాపార్టీ సాంఘిక సోమినాయుడువలస శాఖ ప్రజాపార్టీ సంఘమును నెలకొల్పారు.

తిరుత్తని

ఈ తాలూకా ప్రజాపార్టీ సంస్థాపనార్థం ఈ 12వ అన్నామలైచెట్టి సత్రంలో పి రాజగోపాల్ నాయుడుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. వి వంకటపతి నాయుడుగారు అధ్యక్షుడుగాను సి చిరంజీవులు, కె శ్రీనివాసులు చెట్టిగార్లు సహాయ కార్యదర్శులుగాను, జి కృష్ణస్వామి మొదలి, ఎం గోపాలు, కె వాసుదేవ చెట్టిగార్లు సభ్యులుగాను గల ఒక కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. మరికొన్ని గ్రామాలకుకూడా ఆంధ్రలో ప్రజాపార్టీ సంఘాలను ఏర్పరచినట్లు తెలుస్తున్నది.

బొబ్బిలి

ఈ పట్టణ ప్రజాపార్టీ తాత్కాలిక కార్యవర్గం చీకటి పరశురాం నాయుడుగారి అధ్యక్షతను ఈ 15వ జరిగిన సభలో ఏర్పాటైంది. పట్టణ సంఘంవారి యితర కార్యక్రమాలను కొనసాగించేందుకు ఎ ధనంజయ రావుగారిని కన్వీనరుగా ఎన్నుకొన్నారు.

కాంగ్రెసునుండి రాజీనామాలు

మద్రాసు, జూన్ 16 ప్రొద్దుటూరు పురపాలక సంఘ అధ్యక్షుడు పి ఎర్రమునిరెడ్డి కడపజిల్లాబోర్డు సభ్యులు కె రామయ్య, బి టి ఈశ్వరరెడ్డిగారు తమ కాంగ్రెసు సభ్యత్వాలకు రాజీనామాలు యిచ్చి నట్లు తెలుస్తున్నది. వీరు తమ రాజీనామాలను అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షునికి అందజేస్తారట.

జమ్మలమడుగు తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు ఆర్ సీతారామయ్య, కార్యదర్శి ఎం దిబ్బారెడ్డి, కడపజిల్లా కాంగ్రెసు సభ్యులు ఎస్ రంగప్ప, కె వకారెడ్డి కె వాగదాసప్ప, జమ్మలమడుగు తాలూకా కాంగ్రెసు పంయుక్త కార్యదర్శి కె ఎస్. పి వరసింహులు, తాలూకా కాంగ్రెసు కమిటీ సభ్యులు కె చిన్న పంకటి, కె చిన్న వెంకటరెడ్డి వి రామరెడ్డి, పి రామిరెడ్డి కొండ్లదిన్నె ప్రాథమిక కాంగ్రెసు పంచాయితీకి చెందిన పోరెడ్డి వారాయణరెడ్డి గార్లు కూడా తమతమ కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వాలకు రాజీనామాలయిచ్చినట్లు తెలుస్తున్నది.

పూండి, నొపడా సంతబొమ్మాళి ఫిర్కాల రైతు సభ

సంతబొమ్మాళి, జూన్ 12 పూండి, నొపడా, సంతబొమ్మాళి ఫిర్కాల రైతుసభి, దండుగోపాలపురంలో, యీ 7వ తేదీన తెక్కలి తాలూకా కిసాన్ సమితి అధ్యక్షుడైన వి యం రెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. శ్రీకాకుళం జిల్లా బోర్డు సభ్యుడు కర్నిశెట్టి రైగారి వాసుగారు సభను ప్రారంభించారు. వి యం రెడ్డిగారు తమ అధ్యక్షోపన్యాసంలో, తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రణాళికల్లో ప్రభుత్వం కాగితాలమీద తయారు చేసి పెట్టకొన్నది గాని వాటివల్ల రైతులకు జరిగింపేమీ లేదని, గ్రామాభ్యుదయ స్కీములలో ఒక్కటి గూడా ఆచరణ పాక్షికం కాలేదనీ, రైతుల ఆశలన్నీ నిరాశలేనని, ప్రభుత్వమంటే, కార్మిక జనానికి విశ్వాసం పోయిందని అన్నారు.

జమీందారీ రద్దుచట్టమును విమర్శిస్తూ ఆచరణలో, యీ చట్టమందు చాలాలోపాలు బయట బడ్డాయని, ఏది ఎస్టేటు, యేది ఇనామో తెల్సుకోనే భారం రైతులపై బడుటచే వారు కోర్టుల కెక్కడం, కోర్టువారు లిఖితపూర్వకమైన కాగితాలు అని ఆధారంగా తీర్పులు చెప్పడం, రైతులకు లిఖితపూర్వకమైన కాగితాల పాత్యం లేకపోవడం వల్ల భూమిపై హక్కును కోల్పోవడం జరుగుతున్నదన్నారు. పలుకుబడి గల ఇనాందారులు, జమీందారులు రైతులను నానా యిబ్బందులు పాలు చేస్తున్నారు" అని అన్నారు.

ఈ మూడు ఫిర్కాలకు వెంటనే విత్తనం ధాన్యాలను తక్కావి ఋణాలను యిప్పించాలనీ, వర్షాభావం వల్ల పంటలు నష్టమవడంచేత, యీ ఫిర్కాలలో 1360 ఫసలీ తాలూకు శిస్తు బకాయిలవసూళ్లను ఒక సం॥రంవరకైనా వాయిదా వేయాలనీ, పంటలు పోయిన ప్రాంతాలలో రైతులకు రెవన్యూకౌలులు ఇప్పించాలనీ యీ ఫిర్కాలలో పైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి పూనుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

నందిగామ తాలూకా రైతు కాంగ్రెసు సేవకుల సమావేశం

జగ్గయ్యపేట జూన్ 14 నిన్న పాయంకాలం యిక్కడ నూకల సీతారామయ్యగారి యింట నందిగామ తాలూకా రైతుకాంగ్రెసు సేవకుల సమావేశం మరువల్ల చిట్టిగారి అధ్యక్షతను జరిగింది. బండి తిరుపతయ్యగారు సభను ప్రారంభించారు. ఈ తాలూకా పంచాయతీలనుగూర్చి ఎన్నికల వ్యాయ స్థానంలో ఫిర్యాదు చెపివున్న కారణంగా, అందుపై పరిష్కారాలు జరిగే పర్యంతం జిల్లా, తాలూకా కాంగ్రెసు ఎన్నికలు నిలుపుదల చేయమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని కోరుతూ ఒక తీర్మానం చేశారు. ఈ తాలూకాలో సేవాదళమును త్వరలో నిర్వరచమని కోరారు. కృష్ణా, గుంటూరు జిల్లాల మధ్యనున్న పులిచింతలవద్ద కృష్ణా నదిపై ప్రాజెక్టు నిర్మించమనీ, పాలేరు మరుసేరులకుగల ఆనకట్టలు కొట్టి వ్యయమునతో అభివృద్ధిచేస్తే ఎక్కువభూమిసాగులోనికి రాగలదనీ రాష్ట్ర కాంగ్రెసు, మద్రాసు ప్రభుత్వాలు ఈ విషయమై తగు శ్రద్ధ తీసుకోవలసిందనీ కోరారు. ఈ సమావేశములోగా నందిగామ తాలూకా రైతు కాంగ్రెసు సమావేశం పెనుగంచిప్రోలులో జరుపనూ, అందుకు సంజీవరెడ్డి కళా వెంకట్రావుగార్లను ఆహ్వానింపనూ తీర్మానించుకొన్నారు. పొన్నం బ్రహ్మయ్యగారు అధ్యక్షుడుగాను సాతులూరి రాఘవయ్యగారు కార్యదర్శిగాను, మామిడి జారాయణగారు కోశాధికారిగాను గల ఒక ఆహ్వాన సంఘాన్ని ఎన్నుకొన్నారు. నూకల సీతారామయ్యగారు సభవారికి విందు చేశారు. (స్వ వి)

విశాఖపట్నం ఎన్నిక

20 న కాంగ్రెస్ అభ్యర్థి నిర్ణయం

మదరాసు జూన్ 16 విశాఖపట్నం ఉప ఎన్నికకు కాంగ్రెసు అభ్యర్థిని నియమించు అధికారం రాష్ట్ర పార్లమెంటరీ బోర్డువారు తిరుపతి యిచ్చివుందును, 19 లేక 20 తేదీలలోను ఆ అభ్యర్థి పేరు ప్రకటిస్తానని, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డిగారు నేడు విశాఖపట్నం విమానంలో రాగానే విలేఖరులు సందర్శించగా చెప్పారు.

విశాఖపట్నం జిల్లాలో అల్లరి జరగుటను గూర్చి ప్రశ్నింపగా సభకు చాలమందివచ్చి చివరవరకు శాంతంగా జరిగిందని, చివర కొక వర్గంవారు అల్లరిచేసేరని, అది ప్రేరేపణపై జరిగిందని, దీనిగూర్చి తరువాత తెలుపుతానని ప్రకటన చేయుదునని నడివిరి.

రాష్ట్ర కాంగ్రెసు లెక్కల తణిఖీకి యింకా తాను ఆడిటరును నియమించలేదన్నారు.

ఆంధ్ర వైజ్ఞానిక యాత్రికులకు బరంపురం పౌరుల సన్మానం

బరంపురం జూన్ 18 ఆంధ్ర వైజ్ఞానిక యాత్ర సందర్భంలో జెంపెడ్పూర, ఖర్గపూర్ మొదలైన పట్టణాలను దర్శించి విశ్వనాథ సత్యనారాయణ, దివాకర్ల వెంకటావధాని, మల్లాది శివరాం, వేగుల సత్యనారాయణశాస్త్రి గార్లు నిన్న యిక్కడకు వచ్చారు. ఆంధ్ర భాషాభివర్ధనీ సమాజంవారిచేతనుండు భాగవతుల నరసింహారావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. ఆహ్వాన సంఘ కార్యదర్శి మోచర్ల సీతారామయ్యగారు ఆంధ్ర వైజ్ఞానికయాత్రి ఆశయాలను వివరించారు. ఆంధ్రభాషాభివర్ధనీ సమాజం తరపున ఇమ్మిడిశెట్టి రామమూర్తి ఆంధ్ర విజ్ఞాన మిత్రమండలి తరపున ఎం వి రమణారావుగార్లు యాత్రికులకు స్వాగత పత్రాలు సమర్పించారు. పార్వతీపురం వెంకట సూర్యనారాయణగారు స్వాగత పద్యాలు చదివారు. విశ్వనాథ సత్యనారాయణగారు భారతీయ సంస్కృతికి ఆంధ్రులు చేసినసేవ వివరించారు. తిక్కన భారతి రచనా ప్రాశస్త్యాన్ని గూర్చి దివాకర్ల వెంకటావధానిగారు ప్రసంగించారు. స్వజాత్యుద్ధరణకు వేమభాషలు ఎంతో అవసరమో వేదుల సత్యనారాయణ శాస్త్రిగారు వివరించారు. మల్లాది శివరాంగారు వైజ్ఞానిక యాత్ర వివరాలు వెల్లడించారు. అంతితో సభ ముగిసింది.

నేటి ఉదయం జరిగిన సభలో స్థానికకవులు వి వి సూర్యనారాయణరావు, పి చిదంబరశాస్త్రి, జగన్నాథ రావుగార్లు స్వీయరచనలు వినిపించారు. మల్లాది పసుంధరాదేవిగారు, తాము రచించిన 'నీకు—పాంచాలి పద్యకావ్య భాగాలను మల్లాది శివరాంగారు 'శంఖు శతకం' భాగాలను చదివి వినిపించారు. శివరాంగారు తాము రచించిన 'శృంగార శతకం' కావ్యాన్ని మోచర్ల సీతారామయ్యగారికి అంకితం యిచ్చారు. సీతారామయ్యగారు కవిగారికి పట్టువస్త్రాలు సమర్పించారు. విశ్వనాథ సత్యనారాయణగారు 'రామాయణం' లోని భాగాలు దివాకర్ల వేంకటావధానిగారు తమ రచనలలోని కొన్ని భాగాలను చదివి వినిపించారు. (స్వ వి)

నాస్తికసంఘ సమావేశం

నూజివీడు, జూన్ 9 ఈ రోజు 6 లలో యిక్కడ చక్రపాణి సత్యనారాయణగారి యింటిలో నాస్తికసంఘ సమావేశం జరిగింది. 'సంఘం' పత్రికా సంపాదకుడు గోపరాజు రామచంద్రరావుగారి అధ్యక్షతను జరిగిన ఈ సభలకు సైజాము, ఆంధ్ర ప్రాంతీయులనుండి పలువురు నాస్తికులు వచ్చారు. రేపు సుబ్బల్లపల్లి రామబ్రహ్మం, రేపు, సుగంధార్లతో ఏర్పడిన ఉపసంఘం నిబంధనావళిని తయారుచేసింది. 6 వ తేదీ సమావేశంలో ఈ నిబంధనావళిని ఆమోదించారు. రాబోయే ఎన్నికలలో తమ నాస్తికసంఘం పోటీచేయని పక్షములో ఈ సంఘీయులు ఎవరికి వోటు చేయాలనే విషయంపై చర్చ జరిగింది. హెచ్చు మంది కాంగ్రెసుకే ఓటు యివ్వాలని అభిప్రాయపడ్డారు.

20 ఏండ్లుగా పాటుపడ్డ ఈ నాస్తిక ప్రచారం 5 ఏండ్లక్రితంవరకు ఆస్తిక భావానికి వ్యతిరేక భాగంగా మాత్రమే వుంటున్నదనీ, అప్పటినుండి సైతిక, ఆర్థిక, రాజకీయ కళారంగాలలో విశిష్ట కార్యక్రమమును ఏర్పరచుకొని అందుకై కృషి చేస్తున్నదనీ, సభాధ్యక్షుడు తెలియచేశారు. ఈ సంఘ సభ్యులు 'నాస్తిక్య' మాత్రం (వాస్తవికత, సంఘ దృష్టి, వ్యక్తిత్వం) అవగాహన చేసుకొని, దానిని తమ తమ జీవితాలలో ప్రవేశపెట్టుకోవాలని అన్నారు. 23 గురు ప్రారంభ సభ్యులుగా చేరారు. (స్వ వి)

సభలు - సమావేశములు

పశ్చిమ గోదావరిజిల్లా ఆహారోత్పత్తి పరిషత్సంఘ సమావేశము యీ 18 వ మ॥ 3 గం॥ లకు పెట్టిపేట రహదారీ బంగాళాలో జిల్లా కలెక్టరుగారి అధ్యక్షతను జరుగుతుంది.

గన్నవరం శ్రీ పరోజినీదేవి మారిజన బాలికల హాస్టల్ జూన్ 22వ తేదీన తెరువబడును. చేరదలచిన విద్యార్థినులు, తాముబీదవారను తెలిపెడి సర్టిఫికెట్లతో దరఖాస్తులు పంపుకోవలెను.

కాకినాడలో వస్త్రవ్యాపారిపై పోలీసుల దౌర్జన్యం

నిరసనసూచకంగా స్థానిక వస్త్రవ్యాపారుల హర్తాళ్

కాకినాడ, జూన్ 17 నిన్న మధ్యాహ్నం 11½ గంటలప్పుడు ఒక మిల్లు బట్టల అంగడి యజమానిపై హెడ్ కానిస్టేబుల్ మరి యిద్దరు పోలీసులు కలిసి దౌర్జన్యం చేసినందుకు నిరసన సూచకంగా బజారులోని బట్టల అంగళ్ళు అన్నీ మూసివేశారు. ఈసంఘటనను గురించి అంగపత్రిక విలేకరికి దిగువ విషయాలు తెలియవచ్చాయి.

హెడ్ కానిస్టేబుల్ అబట్టల కొట్టులోకి వెళ్ళి తినుకు కొంత బోటాగుడ్డ యిమ్మని అడిగాడట. సరకు తినుకు అప్పటికే అందిందనీ, పట్టీ సరిచూడండే యీయ వీలుండదనీ పాపు యజమాని జాళం రామమోహనరావుగారు సమాధానం చెప్పి హెడ్ కానిస్టేబుల్ గారిని కాపేపు అగమన్నాడట. ఇంతలోనే అనుద్దేశించిన జనం 'క్యూ' లో చేరతున్నారు. హెడ్ కానిస్టేబుల్ తినుకు కావలసిన గుడ్డ వంట సేయిస్తే కాని వీలులేదని పంతింపచూడట. ఆలస్యం చేసినందుకు పాపు యజమానిని తూలనాడటం ఆరంభించి పెద్ద మనిషితనం నిలబెట్టుకోమని చెప్పిన పాపు యజమానిని పట్టుకొని పాపుబయటవున్న కాలిబాటమీదకు లాగి పడవేసి మరి యిద్దరు పోలీసులు తోడురాగా అతనిని పట్టుకు కొట్టాడట.

ఈవార్త జరిగిన వెంటనే అన్ని గుడ్డల అంగళ్ళు నిరసనసూచకంగా మూసివేశారు. పలువురు జిల్లాకలెక్టరు, జిల్లాపోలీసు సూపరింటెండెంటుగార్లవద్దకు వెళ్ళి ఫిర్యాదు చేశారు. అధికారులు తగు సంజాయిషీలు జరుపగలమని చెప్పారు.

పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు ఆర్ కృష్ణదాసుగారు దౌర్జన్యం జరిగినప్పుడు అక్కడ వున్న పలువురి సాక్ష్యలవద్ద వాఙ్మూలాలు సేకరించారు. హెడ్ కానిస్టేబుల్‌ను, మరొక పోలీసును తాత్కాలికంగా పనిలో నుంచి నేడు తొలగించివేశారు. (స్వ వి)

కారంచేడులో 462 బస్తాల ధాన్య సేకరణ

చీరాల, జూన్ 10 ఇటీవల స్థానిక డిప్యూటీ తహశీల్దారు శ్రీ రాజారావు, పరిశీలకులు ఉద్యోగి జి వి సుబ్బపతిరావుగార్లు ఇటవల కారంచేడులోని అక్కడి రైతులవద్ద 462 వడ్లబస్తాలు సేకరించారు.

నూజివీడుతాలూకా కాంగ్రెసు వాదుల సమావేశం

నూజివీడు, జూన్ 11 ఈ తాలూకా కాంగ్రెసువాదులు నిన్న నిక్కడి తిరుమలశెట్టి కాళీ విశ్వనాథంగారి అధ్యక్షతను సమావేశమైనారు. లోగడ, అగిరిపోయిన ప్రాథమిక పంచాయతీ ఎన్నికలు జరిపినమీదట కానీ జిల్లా, తాలూకా కాంగ్రెసుల ఎన్నికలు జరుపవదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని కోరుతూ ఒక తీర్మానం చేశారు.

తెనాలి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు రాజీనామా

తెనాలి, జూన్ 12: స్థానిక న్యాయవాది ప్రముఖులు బలభద్రపాత్రుని కనకసుందరంగారు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు పదవికి రాజీనామా యిచ్చారు. (స్వ వి)

నిడదవోలులో చాకలిసోడా కరువు

నిడదవోలు, జూన్ 14 ఇప్పటికి సుమారు రెండు వేలలుసంచి బట్టలపోడా దొరకని కారణంచేత చాకలివారు బట్టలు వుతకటంలేదు. ప్రతి యింటిలోనూ మాసిపోయినబట్టలు మూటలలో పడియున్నవి.

శ్రీ హరికృష్ణ మహరాజ్

మదరాసు, జూన్ 16 ఇండియా ప్రభుత్వ పరిశ్రమలమంత్రి శ్రీ హరికృష్ణ మహరాజ్ బెంగుళూరునుండి 28 వ తేదీ ఉదయం మదరాసువచ్చి 29 తేదీ ఉదయం ఢిల్లీ వెడతారు.

వివాహం

డా॥ గోవిందరాజుల సుబ్బారావుగారి తమ్ముడు కృష్ణమూర్తిగారి కేష్ట పుత్రుడు చి॥ సా॥ కారదాసు, శ్రీ జంపల్లి సుబ్బారావుగారి పుత్రుడు చి॥ నాగభూషణ రావునకు వివాహం 14వ తేదీ మైలాపూరులో కడుసైభవంగా జరిగెను. మరుసాడు "శ్రీ కాగ్"లో జరిగిన విందునకు డా॥ పట్టాభి సీతారామయ్యగారు, ఆర్ వి రామకృష్ణరాజు, మోచర్ల శ్రీరామమూర్తి, మోచర్ల దత్తాత్రేయులు, వేదాంతం సుబ్రహ్మణ్యంగార్లు సినీమా పరిశ్రమ పెద్దలు పలువురువచ్చి పాల్గొనిరి.

ఆంధ్రవిశ్వవిద్యాలయ బి ఇ పరీక్షకు ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్సు గుర్తింపు

వాత్రేదు జూన్ 14 ఆంధ్ర విశ్వవిద్యాలయంవారి సివిల్, మెకానికల్, ఎలెక్ట్రికల్ ఇంజనీరింగులలో బి ఇ డిగ్రీ పరీక్షను ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్సు (ఇండియా)-కలకత్తావారు గుర్తించి, విద్యార్థులపట్టతాము జరిపే ఎసోసియేట్ మెడికల్ పీస్ పరీక్షలో ఎ బి సెక్షన్‌ల నిబంధనలు వర్తింప చేయుటకు అంగీకరించినట్లు ఆంధ్రవిశ్వవిద్యాలయ రిజిస్ట్రారు గారు తెలియచేస్తున్నారు.

తక్కరుబాపా స్మారకనిధి వసూలుకు ప్రాంతీయ ప్రతినిధులు

ఢిల్లి, జూన్ 12 తక్కరుబాపా స్మారక నిధి కేంద్రసంఘమువారు వివిధ ప్రాంతాలలో నిధివసూళ్లు జరుప తమ ప్రతినిధులను ఏర్పాటుచేసుకొన్నారు. ఆంధ్ర ప్రాంతానికి స్వామి సీతారాం (విజయగ్రామం) బెజ్వాడ కంటి రాఘవయ్య (కొల్లూరు) గార్లను, హైదరాబాదు ప్రాంతానికి స్వామి రామాన

కాల్గేట్
టూత్ పౌడరు



దీనితో దంతములు మెరియుచు మిక్కిలి పరిశుభ్రముగా యుండును

గ్రోత్ గ్రాఫోఫోన్
రికార్డులకు
ఫ్లెక్టర్, ఇతర విక్రయ దారులకు
ఎం ఎస్. మెహతా
దారులు, సంగీత పరికరములు డీలరు
39, రత్నాబజార్, — మద్రాసు 8

అమృతవని

మంబంధ నివారణకు ఘనమైనది మూల వ్యాధి (రక్తము పడునది) తొలగించును "అమృతవని" సేవించుటవలన తిన్న పదార్థములను బాగుగా జీర్ణముచేసి ప్రతి పురుషునికాలవిరేచనముచేయును పైత్యాధిక్యత అజీర్ణము కడుపునొప్పి శూల మొదలగు జీర్ణాశయ బాధలను వెంటనే తొలగించి శరీరమునకు మామూలు ఆరోగ్యము కలించి శక్తి ఉత్సాహము కల్గించును వెల రు 1
అమృతవని డిపో మద్రాసు 17

అమ్మకము

కేమనల్ బ్రూడ్ ఆయిల్ యింజక్ 26, 27 బి హెచ్ పి హారిజాంటల్, డబుల్ స్టైలీ, 450 అండ్ 850 ఆర్ పి యం అమ్మబడును
వివరములకు
మూడరాన్ ఎలెక్ట్రిక్ కంపెనీ,
801, లింగిచెట్టి వీధి మద్రాసు 1



పిల్లలకు కలిగే వాయువు కడుపునొప్పి కడుపు ఉబ్బరం అజీర్ణం మందం దంతాలు మొలిచేటప్పుడు వచ్చే విరేచనాలు మున్నగు వ్యాధులను వివరించి వారికి ఈ ఔషధం అలవాటును చేకూర్చుతుంది
అన్ని మందుల షాపులలోను లభిస్తుంది

AT LESS THAN HALF PRICE
ONLY FOR 3 WEEKS.
GTD. 10 YEARS



SOLAR WATCH CO
POST BOX NO 6780 CALCUTTA 7

విజయ సింధూరము
(రజస్సు)
స్త్రీలహిస్టీరియా, కుసుమ వ్యాధులను హరించును.
తులము రు 4 0-0
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హిందూపూరు ఏలూరు

రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వ కృషి

మంత్రి మాధవమీనన్‌గారి వివరణ

రాష్ట్రములో విద్యాభివృద్ధికి ప్రభుత్వము చేసిన కృషిని విద్యామంత్రి శ్రీ కె మాధవ మీనన్ శుక్రవారం పత్రికా విలేఖరులకు వివరించిరి శాంతిభాగం నిన్నటి పత్రికలో ప్రకటింపబడినది మిగతాభాగాన్ని దిగువ ప్రచురించుచున్నాయి

ఇంజనీరింగు విద్యాభివృద్ధిగురించి చెప్పుచూ 1945 లో ఒక ఇంజనీరింగ్ కాలేజీ అయితే నేడు అన్నామలై విశ్వ విద్యాలయమువారి ఇంజనీరింగు కాలేజీగాక 4 ప్రభుత్వ కళాశాలలు వున్నవని విద్యామంత్రి శ్రీ మాధవమీనన్ అన్నారు

ప్రాథమికవిద్య రాజ్యాంగ సూత్రము 45 క్రింద 14 సంవత్సరములు వచ్చేవరకు ఉచిత, నిర్బంధ విద్యా విధానము గరపుటకు ప్రభుత్వము కృషి లక్షలు ప్రత్యేకించిందనియు, ఎక్కువమంది పదవుకోసే అవకాశము ఇచ్చుటకుగాను టీచర్లకు అదనముగ అలవెన్సు ఇచ్చి పంతులుమీద పనిచేయుంచుటకు ప్రభుత్వమువారు యోచించుచున్నారని విద్యామంత్రి తెలిపారు

ఇప్పుడువున్న స్కూళ్ళకు ఇంకా 20 వేలమంది శిక్షణ పొందిన ఉపాధ్యాయులు కావాలనియు, దీనినిబట్టి నిర్బంధ ఉచిత విద్యావ్యాప్తి ఎంతకష్టకార్యమో ఊహించుకోవచ్చునని మంత్రిగారన్నారు

1945 లో యుద్ధానంతర అభివృద్ధి కార్యక్రమము క్రింద ఆరంభించిన నిర్బంధ విద్యావిధానము జయప్రదము కావందున అంతటితో విరమించ బడిందని విద్యామంత్రి అన్నారు

ఆధార విద్య

సాధ్యమైనంత త్వరలో రాష్ట్రమంతటా ఆధార విద్యావిధానమును అమలు జరుపుటయే ప్రభుత్వ ఆశయమని శ్రీ మాధవమీనను చెల్లడించారు ఈ ఉద్దేశ్యముతో ప్రతి సంవత్సరము కొత్తగ ఆధార విద్యా శిక్షణాలయములను ప్రారంభించుటయేగాక వున్న ట్రయినింగు స్కూళ్లను ఆధార విద్యా శిక్షణాలయములుగ మారుస్తూ వున్నామన్నారు ప్రస్తుతము 48 ఆధార విద్యాలయము లున్నవనీ ఈ సంవత్సరము మరో 10 ట్రయినింగు స్కూళ్లను చేసేక్ స్కూల్సుగ మార్చేదమని కూడ చెప్పారు

ఎలిమెంటరీ స్కూలు టీచర్లకు ఇటీవల జీతము రు 3 లు పెంచి మరో రు 8 లు ఇవ్వవలెనని మేనేజిమెంట్లకు సూచించుట జరిగిందని మంత్రిగారన్నారు

సెకండరీ విద్య

సెకండరీ స్కూళ్లలో ప్రవేశమును సులభమొనర్చుటకు సెకండరీ స్కూళ్ళకు భవన నిర్మాణము నిమిత్తము ప్రభుత్వము విరాళములు మొత్తములను పెంచారని విద్యామంత్రి చెప్పారు

1950 51లో బాలుర హైస్కూళ్లు 920 బాలికల హైస్కూళ్ళు 172 వున్నవనియు మిడిల్ స్కూళ్లు బాలురకు 213, బాలికలకు 52 వున్నవనియు, 1951-52లో స్థానికసంస్థలు బాలురకు 17 హైస్కూళ్లు, 73 మిడిల్ స్కూళ్లు బాలికలకు 4 మిడిల్ స్కూళ్ళు ప్రైవేటు మేనేజిమెంట్లు బాలురకు 14 హైస్కూళ్లు, 18 మిడిల్ స్కూళ్ళు, బాలికలకు 1 హైస్కూలు 2 మిడిల్ స్కూళ్లు ప్రారంభించెదరని శ్రీ మాధవమీనన్ తెలిపారు

ద్వివిధ శిక్షణాపద్ధతి

180 స్కూళ్ళలో ద్వివిధ శిక్షణాపద్ధతి అమల్లో వుండనీ, ఈ సంవత్సరము మరో 36 స్కూళ్లను ఈపద్ధతికి మార్చెదరనీ, దీంతో మొత్తము 1100 స్కూళ్లకు 175 స్కూళ్ళలో ద్వివిధశిక్షణ వుంటుందని విద్యామంత్రి చెప్పారు

త్యాగరాయనగర్ లోని విద్యోదయ స్కూలును ప్రభుత్వమువారు తీసుకొని విద్యార్థులు నివాసంగావుంటూ చదువుకొనే ప్రత్యేక రకం స్కూలుగ నిర్వహించెదరనియు, ఇదేగాక పుదుక్కోటలోని మరో రెండు స్కూళ్ళను కూడ ప్రభుత్వంవారు తీసుకొనున్నారని కూడ తెలిపారు

విశ్వవిద్యాలయములకు గ్రాంట్లు

ఈ సంవత్సరం ప్రభుత్వము మదరాసు విశ్వవిద్యాలయమునకు 94 వేలు రికరింగ్, 4,50,000 లు నాన్‌రికరింగ్ గ్రాంటు ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు 20 వేలు రికరింగ్ రు 2 85 600 లు నాన్‌రికరింగ్ గ్రాంటు ఇచ్చిందనియు, అన్నామలై విశ్వవిద్యాలయం గ్రాంటును 8½ నుండి 4 లక్షలకు పెంచినారని విద్యామంత్రి చెప్పారు

కాలేజి విద్య

కనీసం జిల్లాకొక ఆర్టుకళాశాల వుండాలనేది ప్రభుత్వాశయమనియు, ఒక్క నీలగిరి జిల్లా మినహాయించి ఈ ఆశయం నెరవేరిందని విద్యామంత్రి అన్నారు ఈసంవత్సరము ప్రైవేటు కళాశాలలు బయలుదేరుతున్నందున ప్రవేశము నకు ఎక్కువ చిక్కు వుండదని మంత్రిగారు ఆశ వెలిబుచ్చారు

టీచింగ్ గ్రాంట్లు

ఎయిడెడ్ కళాశాలలకు ఈ సంవత్సరము నుండి నికర నిర్వహణ ఖర్చులలో రెండు వంతులు ప్రభుత్వము విరాళముగ ఇచ్చెదరని విద్యామంత్రి తెలిపారు

కొత్త తరగతుల ప్రారంభం

ఈసంవత్సరమున కండిలవంతపురం, సర్దారు కళాశాలలో బి ఎ హిందీ, ప్రెసిడెన్సీ కళాశాలలో మళయాళం, కన్నడ అదనపు తరగతులు క్వీన్ మేరీకళాశాలలో బి ఎ లో సంస్కృతము, తెలుగు ఆప్షనల్సు, పెంగుయూరు కళాశాల ఇంటర్ మీడియట్‌కు కన్నడ ఆప్షనల్, పాల్ ఘాట్ కాలేజీలో బి ఎ ఫిజిక్సు, కెమిస్ట్రీ ప్రారంభించుటకు ప్రభుత్వమువారు నిశ్చయించారని చెప్పారు

సేల్సు టాక్సు ట్రిబ్యునల్

మదరాసు, జూన్ 16 చింగల్పట్టు జిల్లా జడ్జి శ్రీ బాలచంద్రదోషన్ ఐ సి యస్ సేల్సుటాక్సు ట్రిబ్యునల్ అధ్యక్షుడుగ నియమించారు.

టైప్ రైటింగ్ పరీక్షా ఫలితాలు

మద్రాసు, జూన్ 14: మొన్న ఏప్రిలులో జరిగిన మద్రాసు ప్రభుత్వపు టైపు రైటింగు పరీక్షలో ఈ క్రింది నంబర్లవారు ఉత్తీర్ణులైనారు వీరు మెకానిజం పరీక్షకు కూర్చోవలసియుండును దాని స్కీము త్వరలో వేగజెటులో ప్రకటింపబడును

ఇంగ్లీషులోయర్ గ్రేడు

5 6 10 11 28 28 29 31 38 38 39 42 43 47 171 78 టు 75 80 81 82 85 86 96 97 99 203 6 8 19 21 40 42 43 44 51 58 60 టు 67 69 73 341 46 49 51 52 57 426 28 81 82 84 88 40 43 44 45 46 48 55 57టు 62 68 టు 70 75 500 1 2 6 11 12 23 24 27 32 84 85 87 43 57 64 65 70 72 74 76 88 89 94 95 614 ఎ 14 బి 784 87 89 91 93 94 95 808 21 28 31 89 45 48 54 58 65 70 79 85 87 90 93 900 1 15 35 42 1079 80 84 87 93 98 101 8 25 31 58 1296 1300 2 6 28 29 34 36 37 52 56 88 1408 4 9 11 12 ఎ 14 86 92 97 1500 15 20 21 23 26 28 29 31 32 34 47 48 64 65 66 68 69 71 75 76 77 85 86 87 88 1630 33 34 43 51 53 54 1704 8 1827 36 37 41 42 45 49 51 58 59 60 67 81 82 83 84 85 89 95 97 98 1906 20 28 25 28 81 82 89 46 51 55 56 57 61 76 77 82 83 92 2012 13 14 80 81 84 91 93 94 95 97 98 2101 8 4 24 28 32 37 40 41 47 54 61 2643 46 47 48 49 52 87 90 91 2424 29 30 32 34 35 37 39 40 43 45 47 48 62 63 64 65 66 68 71 78 77 78 80 92 96 2565 69 78 80 84 87 88 89 2602 4 11 18 37 43 70 72 75 78 2727 28 29 34 37 38 39 40 41 42 46 47 48 50 72 81 2816 19 20 24 25 28 29 32 33 41 48 45 54 55 61 62 64 66 69 71 91 92 94 96 99 2900 2 4 5 20 21 28 36-బి 47 49 51 55 3006 9 10 11 12 15 16 18 20 22 23 26 27 28 32 34 80 89 91 96 97 98 3102 8 9 16 17 18 19 26 31 32 41 58 59 63 66 67 68 69 78 74 82 84 85 91 93 97 3201 8 13 25 27-బి 3664 65టు 68 71 72 74 75 78 80 87 88 91 92 98 3702 7 11 14 30 32 34 38టు 42 44 46 50 51 53 57 58 59 61 టు 68 95 97 3800 2 3 4 6 7 10 టు 18 17 టు 21 23 టు 26 30 32 34 61 66 83 3915 16 45 47 48 50 53 58 60 టు 62 65 టు 67 70 71 76 84 85 89 90 91 92 94 95 98 99 4000 2 8 8 టు 11 33 34 41 45 47 49 51 54 56 59 96 97 4106 7 8 9 11 12 16 23 25 26 29 32 టు 34 37 39 40 56 టు 58 60 69 71 టు 75 81 82 85 88 92 93 4206 15 26 28 32 టు 38 44 టు 46 58 59 61 68 65 66 89 91 92 98 99 4312 22 26 టు 28 30 టు 33 37 38 42 43 45 49 50 51 55 56 57 60 62 68 65 67 84 94 98 99 4402 8 7 16 17 21 24 25 టు 27 29 30 34 36 37 41 50 56 57 61 62 80 83 టు 85 90 93 95 97 4500 20 25 26 29 30 35 41 43 62 68 69 70 75 81 టు 84 86 టు 88 90 4602 4 10 18 23 79 80 81 82 89 93 95 96 4708 6 8 11 12 34 39 41 97 4806 8 15 38 39 42 48 58 55 58 66 89 90 94 96 97 99 4902 5 6 7 8 10 38 39 40 41 47 51 52 53 56 61 62 64 65 68 70 72 5007 8 21 45 52 టు 54 56 58 68 టు 70 75 77 టు 79 90 5100 10 16 టు 19 32 46 51 52 54 55 58 59 65 67 69 70 71 73 టు 75 77 5202 15 17 టు 21 24 26 27 29 32 33 35 టు 40 53 59 టు 68 65 టు 69 71 టు 74 77 78 5306 7 టు 17 19 42 44 46 టు 50 52 68 టు 71 73 93 94 95 5424 25 37 40 41 44 46 48 49 51 58 54 56టు 65 67 70 టు 74-ఎ 75 77 78 80 81 5515 16 టు 19 21 23 25 26 27 31 32 33 45 47 48 52 55 56 57 60 66 71టు 78 90 93 96 5603 5 టు 10 18 టు 15 18 టు 22 24 టు 26 39 41 47 49 54 టు 57 59 60 62 టు 65 67 టు 76 78 టు 80 83 86 87 5812 18 39-సి 39-ఎన్ 60 63 66 70 73 74 76 78 79 80 82 84 86 87 88 90 93 94 95 98 99 5902 4 6 7 6040 43 45 46 59 64 టు 68 76 86 87 88 93 6120 21 టు 26 30 31 33 35 44 45 46 50 52 57 6273 74 75 76 79 80 82 83 85 86 87 88 91 92 95 96 97 6303 5 7 9 40 48 58 59 68 64 72 73 74 75 79 6428 33 34 37 38 40 41 44 46 56 59 60 61 62 64 66 70 71 73 75 76 78 79 85 95 6522 27 31 32 37 38 40 42 43 44 58 59 67 69 76 77 81 టు 84 99 6600 8 10 11 12 15 16 17 20 28 29 31 33 35 39 40 41 49 59 60 టు 69 71 73 74 76 టు 79 88 90 94 96 98 99 6700 8 5 8 15 17 18 19 22 24 26 టు 29 31 33 34 38 40 టు 44 54 55 58 60 64 88 89 97 98 99 6800 1 7 11 14 38 టు 40 43 44 45 49 50 52 58 58 60 62 63 65 72 78 80 82 86 89 92 93 94 96 98 6900 1 4 6 11 13 15 17 18 21 22 25 29 30 64 65 66 69 70 71 72 74 80 82 83 85 87 88 90 93 95 97 98 7002 10 15 29 30 టు 35 39 40 43 44 45 47 49 50 53 54 56 58 61 64 66 67 7106 12 18 20 26 58 59 61 64 67 69 77 82 83 85 89 90 91 96 7208 9 13 14 19 28 31 34 35 43 45 49 87 90 95 బి 7438 42 44 49 50 55 56 78 74 78 79 84 90 92 93 99 7502 4 88 84 86 43 44 52 61 62 64 67 68 69 72 73 75 టు 78 7609 10 16 17 18 20 22 28 30 35 87 88 42 44 45 48 54 62 64 70 7704 9 11 13 16 26 28 29 31 33 41 45 80 7806 8 9 10 11 14 16 28 30 38 40 43 47 55 59 7901 4 5 6 35 37 41 44 49 52 59 74 78 80 81 89 91 95 96 98 8001 8 16 17 28 24 8135 37 38 40 41 43 44 47 48 50 51 58 57 టు 64 66 టు 70 72 75 టు 78 88 85 8209 17 18 21 24 27 28 30 34 టు 37 39 40 46 47 48 51 52 55 56 58 60 62 63 64 80 8316 18 టు 21 27 28 33 35 79 86 89 90 96 99 8401 4 6 8 9 12 13 27 28 31 36 38 39 40 42 49 56 60 66 71 86 89 91 96 8512 13 14 35 41 43 48.

జనరల్ అసెంబ్లీసమావేశం సమాప్తంచేసే ప్రతిపాదన

వివిధదేశాల ప్రతినిధులతో ట్రిగ్వీలీ సంప్రతింపులు

సమితి శాంతికార్యాలయం, జూన్ 16 కమ్యూనిస్టు సైనాతోను సైనాకు తోడ్పడుతున్న ఇతర కమ్యూనిస్టు రాజ్యాలతోను రాయబారాలు జరిపి, శాంతి నెలకొల్పడానికి ఉన్న అవకాశాలను ఇనుమడింప చేసే నిమిత్తం ఇప్పటి జనరల్ అసెంబ్లీ సమావేశం ముగించే విషయమై సమితి కార్యదర్శి ట్రిగ్వీలీ ఇక్కడి ప్రముఖ రాజ్యాల ప్రతినిధి వర్గాలతో సంప్రతింపులు జరుపుతున్నారని తెలుస్తున్నది

ట్రిగ్వీలీ ఇటీవల బ్రిటిషు ప్రతినిధివర్గ నాయకుడు సర్ గ్లాడ్విన్ జెబ్‌తోకూడా ఈ విషయంపై సంప్రతింపులు జరిపినట్లు బ్రిటిష్ ప్రతినిధి ఒకరు నేడు ధృవపరిచారు అయా రాజ్యాల ప్రతినిధులు ఈసమస్యను తమ ప్రభుత్వాలకు నివేదించారట

ట్రిగ్వీలీ వారిద ఈక్రింది విధంగా ఉన్నదట - కమ్యూనిస్టు సైనా దురాక్రమణ చేసిందని ప్రకటిస్తూ జనరల్ అసెంబ్లి ఒక తీర్మానము చేసినది ఈ కారణంచేత జనరల్ అసెంబ్లీచేసే శాంతి ప్రతిపాదనను కమ్యూనిస్టు సైనా పరిగణించడం సంభవంకాదు

జనరల్ అసెంబ్లీ సమావేశం ముగించివట్లయితే తత్ఫరిణామంగా సమితి సర్వాధికారయ భార సంఘము, సమష్టి చర్యాసంఘము, అంతుల సంఘాల కాలపరిమితికూడా సమాప్తం కాగలదని చాలమంది ప్రతినిధులు సూచించారు

'బి' రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వ ఆర్థికసహాయం

న్యూఢిల్లీ, జూన్ 15 సంస్థానాల ఖజానాలను కేంద్ర ఖజానాతో విలీనం చేసిన దానికి ఫలితంగా కేంద్రప్రభుత్వం హైద్రాబాదు, మైసూరు, సౌరాష్ట్రం తిరువాన్‌కూరు—కొచ్చిన్ రాష్ట్రాలకు పాలుకు మొత్తం 10 కోట్ల రూపాయలను గ్రాంటుల రూపంలో సహాయం చేయడానికి అంగీకరించింది

ఈ రాష్ట్రాలు కేంద్రం చేసుకొన్న ఒప్పందాలను అనుసరించి, 1950 51 నుండిలొని అయిదు సంవత్సరాలపాటు ఈ సహాయం కేంద్రం చేస్తుంది

ఇది కాక హైద్రాబాదు, మైసూరు కొచ్చి-తిరువాన్కూర్ల విషయంలో ప్రభుత్వపు అప్పులలో భారాన్ని గూడా కొంత వరకు కేంద్రప్రభుత్వం వహిస్తుంది

దీనిలో 'బి' పార్టు రాష్ట్రాలు, 'ఎ' పార్టు రాష్ట్రాలకు, ఆర్థిక విషయాలలో, కేంద్రానికి సంబంధించి సంతవరకు ఏకస్థాయిని తీసుకొని రాబడ్డాయి

పోతే, పై 10 కోట్ల పైచిలుకు మొత్తాన్ని హైద్రాబాదు, మైసూరు, సౌరాష్ట్రం, కొచ్చిన్ తిరువాన్కూర్ల మధ్య ఈ విధంగా పంచారు

(1) తిరువాన్‌కూర్ - కొచ్చిన్ రాష్ట్రం—పాలుకు 280 లక్షలు
మైసూరు రాష్ట్రం - పాలుకు 345 లక్షలు
సౌరాష్ట్రం-275 లక్షలు
హైద్రాబాదు-185 లక్షలు

ఆసియా రాజ్యాల సమస్యలు

అంతర్జాతీయ కార్మిక వ్యవస్థలో శ్రీ సీతారామరెడ్డి సూచనలు

జెనీవా, జూన్ 18 వెనకబడివున్న దేశాలన్నీ తమ తమ ఆర్థిక, పారిశ్రామిక అభ్యుదయం నిమిత్తం ఇతరదేశాల ద్రవ్యసహాయం మీద ఆధారపడి వున్నాయని, ఆ ద్రవ్యం గౌరవప్రదమైన షరతులమీద లభిస్తే, దానిని గ్రహించడానికి సిద్ధంగా వున్నాయని భారత ప్రతినిధిగా అంతర్జాతీయ కార్మిక వ్యవస్థకు భారత ప్రతినిధిగా హాజరైన మద్రాసు కార్మికమంత్రి శ్రీ సీతారామరెడ్డి పై వ్యవస్థ 34 వ సమావేశంలో మాట్లాడుతూ అన్నారు

ఇందులోనమే ఈ దేశాలన్నీ ఈ వ్యవస్థ మీద ఆశలు పెట్టుకొని వున్నాయని ఆయన వివరించారు "ఈ వ్యవస్థ ఆసియా సమస్యలు ఏమిటో బాగా గుర్తించింది అదీగాక ఇది తన కార్యకలాపాలను సమితితోను, దాని అనుబంధ సంస్థలతో లగించుకొని పాగిస్తూ వుంటుంది" అందులో ఈ దేశాలు ఆ ఆశలను ఎందుకు పెట్టుకున్నది ఆయన స్పష్టంచేశారు

దరిద్రదేశాలకు సాంకేతిక మైనసహాయాన్ని, చేస్తూ, పెట్టుబడి సరకులు లభించే సౌకర్యాలను కల్పిస్తే, అందువల్ల మానవ కల్యాణానికి, ప్రపంచశాంతికి దోహదం చేకూరగలదని శ్రీ రెడ్డి విజ్ఞప్తి చేశారు

తూర్పు ఆసియా దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలలోకల్లా పరిష్కారమే సమస్య బ్రహ్మాండమైనదని, ఈ సమస్యయొక్క పరిష్కారంమీదనే, ఆ ఆసియా దేశాల శాంతిరక్షణకు దోహదం కల్పించగల్గడం అన్నది ఆధారపడి వుంటుందని శ్రీ రెడ్డి అన్నారు

కాంగ్రెసు పార్టీ ఎన్నికల ప్రచారం

ఢిల్లీ, జూన్ 15 రాబోవు ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ చేయదలంచిన ప్రచారమునకు కావలసిన అంశములను సమకూర్చే నిమిత్తమై అఖిలభారత కాంగ్రెసుకమిటీ ప్రధాన కార్యదర్శి ఆయా రాష్ట్రాముల ముఖ్యమంత్రులకుయాచాదాస్తులను పంపెను రాష్ట్రములో జమీందారులను మధ్యస్థులైన భూస్వాములను తొలగించుటకై జరుగుచున్న కృషి ఎంతవరకు కొనసాగినదో తెలియజేయవలెననియు, జమీందారులను తొలగించుట విషయములో ఆర్థిక సంబంధమైన సాధక బాధకములు గూర్చిన లెక్క వివరములను తెలియజేయవలెననియు, యీ ద్రవ్య వ్యవహారభారమును రాష్ట్రప్రభుత్వము ఏ విధంగా భరించవలచియున్నదో ఆ విషయమును వివరించవలెననియు యీ జమీందారీల రద్దు చట్టమువల్ల ఎంతమంది రైతులు లాభమును పొందగలరో తెలియజేయవలెననియు ఆ యాచనాస్తులో కోరబడెను

చేనేతవారి సభలు

ప్రొద్దుటూరు, జూన్ 12: కడప జిల్లా చేనేత కాంగ్రెసు అధ్యక్షుడ గత శనివారంనాడు డి కె వర్మగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగినది చేనేతవారి కనీస కోర్కెలు నెరవేరే పర్యంతం సత్యాగ్రహం కొనసాగగలదని ప్రగడ కోటయ్యగారు, తమ ఉపన్యాసంలో తెలియజేశారు కె రామయ్య, బి శంకరయ్య, వై వెంకటస్వామి గార్లు ఉపన్యసించారు ఈ 16 నుండి ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, కమలాపురం, కడప పట్టణాలలో చేనేతవారి సత్యాగ్రహ ప్రదర్శనలు ఆరంభించాలని తీర్మానించారు కడపజిల్లా కార్యాచరణ సంఘ సభ్యులుగా డి కె వర్మ, కె రామయ్య, జింకా వెంకటసుబ్బయ్య, యర్రా వెంకటస్వామి, పుట్టి శంకరయ్య, సోమా చిన్నసరసింహులు గార్లు ఎన్నికైనారు

కడపజిల్లా చేనేత కాంగ్రెసు అధ్యక్షుడు కార్యదర్శులు డి కె వర్మ, జింకా వెంకట సుబ్బయ్యగార్లు బుడ్డాయపల్లి, రంగాపురం, అప్పనపల్లి గ్రామాలలో ఈ 12 న బహిరంగ సభలు జరిపి చేనేత సత్యాగ్రహ ప్రచారం చేశారు

సింగమాల

కాళహస్తి తాలూకా చేనేత కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు గ్రామ సంఘాల అధ్యక్షుడు కార్యదర్శులు ఇక్కడ ఈ 11వ సమావేశమైనారు పాధు గోపన్నగారు మద్రాసులో జరుగుతున్న చేనేత సత్యాగ్రహాన్ని గురించి చెప్పారు ఈ 16 నుండి కాళహస్తి తహశీల్దారుగారి కార్యాలయం ఎదుట సత్యాగ్రహం జరుప నిశ్చయించారు పాధు గోపన్నగారు అధ్యక్షుడుగాను, గోర్జాల వెంకటపతిగారు వుపాధ్యక్షుడుగాను పేట వెంకటస్వామిగారు కార్యదర్శిగాను, మువ్వల కాళప్ప, పెద్దా వరదప్పగార్లు సభ్యులుగానుగల కార్యాచరణ సంఘాన్ని స్థాపించారు

చీరాల

ఈ పట్టణ చేనేత కాంగ్రెసు సర్వసభ్య సమావేశం యీ 13వ పడిశెట్టి రాఘవులుగారి అధ్యక్షతను జరిగింది 19నుండి సత్యాగ్రహము జరుప నిశ్చయించుకొని, పడిశెట్టి రాఘవులుగారు అధ్యక్షుడుగాను, గంజ భావయ్యగారు కార్యదర్శిగాను మరి 15 మంది సభ్యులుగానుగల ఒక కార్యాచరణ సంఘాన్ని స్థాపించుకొన్నారు

78మంది సత్యాగ్రహుల అరెస్టు

మధ్యాహ్నం 12 గంటలనుండి 3 గం ల వరకు చాకలిపేట శిబిరంనుండి బయలుదేరి మరి 3 దళాలు (మొత్తం 78 మంది) సెక్రటేరియెటు ముందు సత్యాగ్రహం చేయబోగా పోలీసులు అరెస్టు చేశారు సెక్రటేరియటులోను, సెక్రటేరియటు ముందు రెండు స్త్రీల దళాలను అరెస్టు చేశారు

చాకలిపేటలో జరిగిన లాఠీచార్జీలవల్ల పాట్టేటి వెంకట్లుపెట్టి అనే సత్యాగ్రహి రెండు మోకాళ్లపై బలమైన దెబ్బలు తగిలాయి రాయపురం హాస్పిటలులో అతనికి చికిత్సచేశారు

తెల్లలతోపాటు అరెస్టు చేయబడిన విద్యార్థులు రాయపురం పోలీసు స్టేషనునుండి బయటకు తంగా బయటికి పంపివేశారు ఈ వార్త సత్యాగ్రహ శిబిరమునకు చేరగానే కార్యాచరణ సంఘంవారు వారిని శిబిరానికి భద్రంగా తీసికొనివెళ్ళారు దళాలు సత్యాగ్రహానికి ఇంకా వస్తున్నవి

రేడియో

జూన్ 19 మంగళవారం

విజయవాడ

ఉ 7 తెలుగున వా 7-15 మద్రాసు (బి) వరకు 7-30 మద్రాసు వరకు 8 మ ది 8-15 వరకు ఆంగ్లమున వార్తలు
మ 1 మద్రాసు (బి) వరకు 1-30 ఆంగ్లమున వా 1-40 హిందీలో వా 1 50 సు ది 2 వరకు తెలుగున వా: 4 సు ది 4 30 వరకు చిత్రవాణి (బి)
సా 5-30 పి పద్మావతి 6 అంగ్లమున వా: 6-10 సాంకేతికవలయ వాతావరణము 6 20 గీతము జరి(బి) 6 30గ్రామముల కార్యక్రమం-మద్రాసు (బి) వరకు 7 తెలుగున వా 7 15 గ్రామములకార్యక్రమము మద్రాసు (బి) వరకు 7-30 న గీతము 7-45 చిత్రవాణి (బి) 8 దర్శమళ్ళ శేషగిరిరావు-వయొలిన్ 8 20 పి పద్మావతి 8-40 దర్శమళ్ళ శేషగిరిరావు-వయొలిన్ 9 ఆంగ్లమున వా: 9-15 సు ది 9 30 వరకు ఎ ఐ ఆర్ ఆర్కెస్ట్రావారి గాత్ర గీతము

మద్రాసు (ఎ)

ఉ: 7 స్వాగతము 7 15 తమిళమున వా 7-30 ఎక్ వరసింహులు 8 నుండి 8-15 వరకు ఆంగ్లమున వార్తలు
మ 12 శాంతాబాయి మారవరావు 1 మహిళామండలి మాటలు సర్వీస చిలక-యుగళగీతము మరపురాని సమాసేళాలు బదనుశాత ప్రవ గము పిఠాపాద్యము కాజా ఫి-నాటక 1-30 ఆంగ్లమున వా 1-40 హిందీలో వా 1 50 పిల్లల గీతము (బి) 2 తమిళమున వా 2-10 మద్రాసు (బి) వరకు 2-15 హిందీపాఠము (తమిళమున) 2 30 సు ది 2 45 వరకు గానము జరి (బి) 4 మద్రాసు (బి) వరకు 4-30 నుండి 5 వరకు పాశ్చాత్య గీతము (బి)
సా: 5-30 పి కె హిందరరాజా-వయొలిన్ 6 అంగ్లమున వా 6 10 సాంకేతికవలయము వాతావరణము (ఆంగ్లమున) 6 20 జి ఎ పద్మనాభయ్యర్ 7 గీతము జరి (బి) 7-15 తమిళమున వా 7-30 పుస్తక సమీక్ష 7-45 తిరుచి వరకు 9 ఆంగ్లమున వా 9-15 హిందీపాఠము 9 30 మద్రాసు (బి) వరకు 10 నుండి 10-30 వరకు విమల జి జోగ-వయొలిన్

మద్రాసు (బి)

ఉ: 7 తెలుగున వా: 7-15 ఉదయగానము (బి) 7-30 సు ది 8 15వరకు మద్రాసు (ఎ) వరకు
మ: 12 కార్మికుల కార్యక్రమము 12 30 మద్రాసు (ఎ) వరకు 1 గీతమాలిక (బి) 1-30 మద్రాసు (ఎ) వరకు 1-40 పిల్లల గీతము(బి) 1-50 తెలుగున వా 2 పాట గి—లయవిద్వాన్ సుబ్బ 2 10 హిందీపాఠము 2 30 సు ది 2 45 వరకు మద్రాసు (ఎ) వరకు 4 హరిశేష వల్లూర్ ఎమ్ వైద్యలింగం 4-30 నుండి 5 వరకు మద్రాసు (ఎ) వరకు
సా: 5-30 మద్రాసు (ఎ) వరకు 6-20 సాయంగీతము (బి) 6-30 గ్రామము కార్యక్రమము వ్యవసాయ గోష్ఠి-వరద కె గురుమూర్తి పాలనూవాడ కె లక్ష్మీనారాయణయాయుడు ఈశైలపాలి భక్తిగీతము విశేషాలు: వరకవలయ వరద వాతావరణము 7 తెలుగునవా: 7 15 గ్రామములకార్యక్రమము అర్థాత్మ క్షీరకలు 7-30 గ్రంథవిమర్శ-టి కోద దరామయ్య 7 45 మద్రాసు (ఎ) వరకు 9-15 మహాశ్వేత తమిళకమున నాటిక 9- 0 ఆర్ గురుమూర్తి 10 నుండి 10 30 వరకు మద్రాసు (ఎ) వరకు

హైద్రాబాద్

ఉ: 7 తెలుగున వా: 7-15 నేటికార్యక్రమ సమీక్ష (హిందీలో) 7-20 టి ఉ పద్మనాభన్ 7-50 గానసుధ (బి) 8 అంగ్లమున వా 8-15 సంగీతప్రవేశకుల కార్యక్రమము 8 30 గా జన గీతము 8-50 రాజమణి 9 సు ది 9 15 వరకు ఉర్దూలో వా:
మ 12 30 గాత్రవ గీతము 12-50 మహారాష్ట్రమున వా: 1 వమిలిన్-ఎ బాబు 1-10 రాగసుధ (బి) 1-30 ఆంగ్లమున వా: 1 40 వీణ (బి) 1-50నుండి 2 వరకు తెలుగున వా
సా 5-30 మహారాష్ట్రమున కార్యక్రమము 6-0 ఆంగ్లమున వా 6-10 సాంకేతికవలయము 6-20 రాజమణి 6 30 గాత్రవ గీతము 6-45 గ్రామసీమ 7 తెలుగున వా 7-15 గ్రామసీమ 7-45 కన్నడమున వా 8 ఉర్దూలో వా 8-15 వ్రవ గము 8-30 శాస్త్రీయ గీతము 9 ఆంగ్లమున వా 9-15 హిందీలో వా 9-30 వ ఉగవూట-నాటిక-రచన మువిమాతిక్య వరసింహారావు 10 నుండి 10 30 వరకు గాత్రవ గీతము

శ్రీ ఎ ఆ